


గురువారం 3 సెప్టెంబర్ 2026 పేజీలు : 8

## ఘనంగా , వైభవంగా ఎస్ఆర్‌పీ 1 గని స్వర్ణోత్సవ వేడుకలు

శ్రీరాంపూర్ ఏరియాకు గర్వకారణం జీఎం మునిగంటి శ్రీనివాస్

నాణ్యమైన బొగ్గును తక్కువ ఖర్చుతో సరఫరా చేస్తేనే సింగరేణి మనుగడ : డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు



### రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తే

# రాజకీయ సన్యాసం తీసుకుంటా

ఇవ్వకపోతే కాంగ్రెస్ మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేస్తావా?

సీఎం రేవంత్ రెడ్డి కి జోగు రామన్న సవాల్




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెం బర్ 2, (ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన రూ.500 గ్యాస్ సిలిండర్ హామీని రాష్ట్రంలో ఏ ఒక్క రికైనా అమలు చేసి చూపిస్తే మాజీ మంత్రిగా తాను రాజ కీయ సన్యాసం తీసుకోవ డానికి సిద్ధంగా ఉన్నానని, అదే విధంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించ లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వా న్ని, మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయించే బాధ్యత తీసు కుంటావా అంటూ సీఎం రే వంత్ రెడ్డికి మాజీ మంత్రి జోగు రామన్న సవాల్ విసి రారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పా టు చేపట్టిన 'కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆదిలా బాద్ - మిగతా3లో



# అంతర్రాష్ట్ర సైబర్ నేరగాడు అరెస్ట్

- ఇన్‌స్టాగ్రామ్‌లో మొబైల్ స్పేర్ పార్ట్స్ పేరుతో మోసాలు
- దేశవ్యాప్తంగా 140 మంది బాధితుల వద్ద రూ.5.30 కోట్లకుపైగా మోసం
- ఇచ్చోడకు చెందిన వ్యాపారి వద్ద రూ.2.18 లక్షల సైబర్ మోసం
- నిందితుడి వద్ద రెండు మొబైల్ ఫోన్లు, రూ.1 లక్ష నగదు స్వాధీనం
- సైబర్ మోసం జరిగిన వెంటనే 1930కు సంప్రదించాలి ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



# ఎఫ్ఆర్ఎస్ హాజరుపై ప్రత్యేక దృష్టి

## పీజీఐ సూచికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి: కలెక్టర్ హరిత






**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి** జిల్లాలో పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ఆశించిన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల మోడల్ స్కూల్లో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యలో నాణ్యత, సమానత్వం, ప్రావృత, జవాబుదారీతనం, ఆవిష్కరణ వంటి అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి పాఠశాల కృషి చేయాలన్నారు. యూడైస్ ప్లస్‌లో పాఠశాలలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మౌలిక వసతుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ హాజరు వ్యవస్థను క్రమం తప్పకుండా, సక్రమంగా వినియోగించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ పనితీరు మెరుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థుల్లో విద్యా సామర్థ్యంతో పాటు మానసిక, సామాజిక, శారీరక, సృజనాత్మక, నైతిక విలువలను పెంపొందించాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్, యూనిఫాంలు, సివిల్ వర్క్స్, స్కూల్ విజిట్స్, లీవ్ అకౌంట్ మేనేజ్‌మెంట్, డ్రాప్‌బాక్స్ క్లియరెన్స్, ఖాన్ అకాడమీ, ఏఐ ఆధారిత అభ్యసన విధానాలపై కలెక్టర్ సమీక్షించారు. పాఠశాలల పనితీరు మెరుగుదలకు నూతన, ఆవిష్కరణాత్మక విధానాలను అమలు చేయాలని సూచించారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వై ఎస్ ఆర్ 17వ వర్ధంతి

## దివంగత ముఖ్యమంత్రి సేవలు స్మరించుకొనీ,నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**ఉట్నూర్, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి )**దివంగత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా అధ్యక్షులు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అందించిన సేవలను, పేద లు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నా రు. ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి



చంద్రయ్య, సయ్యద్ ఇక్బాల్, బిరుదుల లాజర్,ఆర్టీఏ సభ్యులు దూట రాజేశ్వర్ ఉట్నూర్ పట్టన అధ్యక్షుడు నిసార్,జైనూర్ మార్కెట్ వై స్ చైర్మన్ జైవంత్, పాక్స్ చై ర్మెన్ ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు అరకిల్ల పరమేశ్వర్ రావ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మహేందర్,నాయకులు రాములు, కోడి ప్రభాకర్, స్వామి, కైసర్, రాజు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదమని తెలిసినా..
## బస్సు డ్రైవర్ ఓవర్‌టేక్!



**నేరడిగొండ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):**ప్రమాదకర ప్రాంతమని తెలిసినా ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటన కుప్టి గాట్ వద్ద చోటుచేసుకుంది. కుప్టి గాట్ ప్రాంతంలో పాత బ్రిడ్జి మరమ్మతులు కొనసాగుతుండటంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలు ఒకే వైపు నుంచి కొనసాగుతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు.ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో నిర్మల్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఎదురుగా లారీ వస్తున్నప్పటికీ ఏమాత్రం లెక్కచేయకుండా బస్సును ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నించాడు. బస్సులో ప్రయాణికులు ఉన్నారనే విషయాన్ని సైతం పట్టించుకోకుండా ప్రమాదకరంగా బస్సును రోడ్డుకిందికి దించి ముందుకు వెళ్లిన దృశ్యం ప్రజాజ్యోతి ప్రతినిధి కెమెరాకు చిక్కింది. ఒకవైపు బ్రిడ్జి మరమ్మతులు, మరోవైపు ఎదురుగా భారీ వాహనాల రాకపోకల మధ్య బస్సు డ్రైవర్ చేసిన ఈ నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై ఇతర వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు డ్రైవర్లకు తగిన సూచనలు చేసి, ప్రమాదకర ప్రాంతాల్లో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఎస్ఆర్పీ 3 అండ్ 3ఏ గని ఉత్పత్తి, ఉత్పాదకతపై సింగరేణి డైరెక్టర్ పీపీ కె. వెంకటేశ్వర్లు సమీక్ష

**గత నెల 100 శాతం ఉత్పత్తి సాధించడంపై అధికారులకు అభినందనలు**



**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ 3 అండ్ 3ఏ గని ఉత్పత్తి, ఉత్పాదకతపై సింగరేణి డైరెక్టర్ పీపీ కె. వెంకటేశ్వర్లు బుధవారం సమీక్షను నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా ఆయన ఎస్ఆర్పీ 3 అండ్ 3ఏ గనిని సందర్శించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ వెంకట్‌రావు, ఏజెంట్ రవి కుమార్‌లతో గని ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షించారు. గనిలోని పని ప్రదేశాలు, ఉత్పత్తి తీరుతెన్నులను పరిశీలించి, గని ప్లాన్‌ను సమీక్షించారు. ఉత్పత్తికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే దిశగా అనుసరించాల్సిన వ్యూహాలపై డైరెక్టర్ పీపీ అధికారులకు పలు సూచనలు చేశారు. గత నెలలో గని 100 శాతం ఉత్పత్తి సాధించ డం పట్ల అధికారులను అభినందించారు. ఇదే ఒరవడిని కొనసాగి స్తూ రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తిని సాధించాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించేలా సమిష్టిగా కృషి చేయాలని డైరెక్టర్ పీపీ కె. వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు.

## టేకుమట్లలో ఉచిత వైద్య శిబిరం

**131 మందికి వైద్య పరీక్షలు ఉచితంగా మందుల పంపిణీ**



**జైపూర్,సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో టేకుమట్ల గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది.సింగరేణి ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడంతో పాటు, వ్యాధులను ముందస్తుగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టే ఉద్దేశంతో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఈడీ సీహెచ్ చిరంజీవి తెలిపారు. గ్రామ ప్రజలు ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా వైద్యురాలు డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ శిబిరంలో సుమారు 131 మంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా సింగరేణి యాజమాన్యం చేపడుతున్న వైద్య సేవలను గ్రామస్థులు అభినందించారు.

# ఘనంగా , వైభవంగా ఎస్ఆర్పీ 1 గని స్వర్ణోత్సవ వేడుకలు

### శ్రీరాంపూర్ ఏరియాకు గర్వకారణం జీఎం మునిగంటి శ్రీనివాస్

### నాణ్యమైన బొగ్గును తక్కువ ఖర్చుతో సరఫరా చేస్తేనే సింగరేణి మనుగడ

### డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు









**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ--1 ఇంక్లైన్ 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలు ఏజెంట్ రవికుమార్ అధ్యక్షతన, మేనేజర్ ఆత్మారాం సహాని పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి. సింగరేణి డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు విశిష్ట అతిథిగా, శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్యఅతిథులుగా హాజరై విశ్రాంత ఉద్యోగులు, అధికారులు, ప్రస్తుత ఉద్యోగుల సమక్షంలో వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ--1 గనిలో 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లుకు, శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్‌తో కలిసి గని ఏజెంట్, మేనేజర్, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గని ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గోల్డెన్ జూబ్లీ పైలాన్‌ను డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు స్వర్ణోత్సవ జ్ఞాపికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్ఆర్పీ--1 గని 50 ఏళ్ల పండుగను నిర్వహించుకోవడం శ్రీరాంపూర్ ఏరియాకు గర్వకారణమన్నారు. ఉత్పత్తి, రక్షణలో ఎంతో మంచిట్రాక్ రికార్డు కలిగిన గనిగా ఎస్ఆర్పీ--1కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోనే అత్యంత చైతన్యవంతమైన గ్రూప్‌లో ఎస్ఆర్పీ--1 గని ఒకటని పేర్కొన్నారు. 2018లోనే ఈ గని ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిందని, అనంతరం ఆర్కే--7, ఆర్కే న్యూటెక్ గనులు కూడా ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడానికి ఎస్ఆర్పీ--1 గని ఆదర్శంగా నిలిచిందన్నారు. గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ ఒకప్పుడు సింగరేణిలో అత్యధిక నష్టాలు చవిచూసిన గనుల్లో ఎస్ఆర్పీ--1 కూడా ఒకటని, ఒక దశలో ఈ గనిని మూసివేయాలని కూడా నిర్ణయించిన పరిస్థితి ఉండేదన్నారు. అయితే ఉద్యోగులు, కార్మిక సంఘాలు సమష్టిగా కృషి చేసి గనిని లాభాల బాటలోకి తీసుకువచ్చారని తెలిపారు. ఎస్ఆర్పీ--1 గనికి అలాంటి చారిత్రక నేపథ్యం ఉందన్నారు.సింగరేణి డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన 35 ఏళ్ల సింగరేణి ప్రస్థానంలో శ్రీరాంపూర్ ఏరియాలో ఒక్కసారైనా పనిచేసే అవకాశం రాకపోవడం తనకు తీరని కోరికగా మిగిలిపోయిందన్నారు. అయితే ఇప్పుడు ఒక భూగర్భ గని 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఇంతమంది సమక్షంలో స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, పోటీ కూడా బాగా పెరిగిందని డైరెక్టర్ తెలిపారు. "నల్లనిది అంతా బొగ్గు" అని చెప్పి విక్రయించే రోజులు పోయాయని, నాణ్యమైన బొగ్గును తక్కువ ఖర్చుతోసరఫరా చేసినప్పుడే సింగరేణి మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. దేశంలోనే సింగరేణి ఉత్పత్తి వ్యయం అత్యధికంగా ఉందని పేర్కొన్నారు. నాలుగో లైన్ పూర్తయితే ఎక్కడి నుంచి ఎక్కడికైనా బొగ్గును సులభంగా రవాణా చేసే అవకాశం ఏర్పడుతుందని, ఇది సింగరేణికి మరింత ప్రమాదకరమైన పోటీని తీసుకువస్తుందని వివరించారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం, ప్రత్యామ్నాయ మార్గాల్లో విజయం సాధించడం ద్వారానే సంస్థ మనుగడ సాధ్యమవుతుందని డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి ఈ విషయాన్ని అర్థం చేసుకుని తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వర్ణోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఎస్ఆర్పీ--1 గని, శ్రీరాంపూర్ ఏరియా, సింగరేణి ప్రస్థానంపై రూపొందించిన డాక్యుమెంటరీ అందరినీ ఆకట్టుకుంది. గని ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొని గనితో తమకున్న అనుబంధాన్ని, గత అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రరావు, జీఎం క్వాలిటీ ఆర్జీ రీజియన్ వెంకట్ రమణ, విశ్రాంత సీజీఎం సుగుణాకర్‌రెడ్డి, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్‌రావు, సీఎంఓఏఐ అపెక్స్ కౌన్సిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఏ.వి.రెడ్డి, గని ఏజెంట్ రవికుమార్, మేనేజర్ ఆత్మారాం సహాని, ఇతర అధికారులు, ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వే, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)

### వి.రాములు





**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**జిల్లాలో కొనసాగుతున్న రీ- సర్వే, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. జిల్లాలోని కోటపల్లి మండలం ఆయెపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే పనులను మండల తహసీల్దార్ రాఘవేంద్ర తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన రీ-సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్‌లలో వివరాలు నమోదు చేస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కోటపల్లి మండలం అల్గావ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ లో భాగంగా చేపట్టిన విచారణను పరిశీలించి ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం భీమారం మండలం అంకుశాపూర్ గ్రామంలోని సమతా అగ్రో ఇండస్ట్రీస్ ను తహసీల్దార్ సదానందం తో కలిసి సందర్శించి, పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ బియ్యం వివరాలను అడిగి తెలుసుకొని, సిఎంఆర్‌కు సంబంధించిన పెండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని ప్రతిపాదిత నూతన మండల రెవెన్యూ కార్యాలయం నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రీ-సర్వే పనులను సమీక్షించి, సర్వేకు సంబంధించిన వివరాలను ఫీల్డ్ రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు, అన్ని సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే-63 భూ సేకరణ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలి

## రైతుల పక్షాన నిలబడి న్యాయం చేయాలి

### బీజేపీ నాయకుడు తులా మధుసూదన్‌రావు

**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** నేషనల్ హైవే-63 నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు జారీ చేసిన భూ సేకరణ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు తులా మధుసూదన్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మంచిర్యాల ఆర్డీవో కార్యాలయంలో నేషనల్ హైవే-63 బాధిత రైతులతో కలిసి కార్యాలయ ఏఓ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు కార్యాలయం ఎదుట రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తులా మధుసూదన్‌రావు మాట్లాడుతూ.. నేషనల్ హైవే-63 రోడ్డు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఆర్మూర్ నుంచి మంచిర్యాల వరకు ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. 2018లో ఈ మార్గాన్ని గ్రీన్‌ఫీల్డ్ హైవేగా సర్వే చేశారని చెప్పారు. అయితే సర్వే రిపోర్టు ఆధారంగా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా పెట్టుబడిదారులు తమ ఆస్తులు, భూములను కాపాడుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. మంచిర్యాల జిల్లాకు చెందిన ఒక రాష్ట్ర స్థాయి నాయకుడిగా చెప్పుకునే వ్యక్తి ద్వారా అప్పటి సర్వే అలైన్‌మెంట్‌ను పక్కన పెట్టేలా చేశారని ఆరోపించారు. తర్వాత కేంద్ర ప్రభుత్వం మరో అలైన్‌మెంట్‌ను కోరిన సమయంలో, ఇప్పటికే ప్రజలు వినియోగిస్తున్న మంచిర్యాల--లక్షెట్టిపేట--రాయపట్నం రోడ్డును అభివృద్ధి చేస్తే భూ సేకరణకు అదనపు నిధులు అవసరం ఉండదని, ప్రజల ఆస్తులకు నష్టం జరగదని, రహదారి కూడా దాదాపు సరళరేఖలో ఉందని, గోదావరి నదిపై ఇప్పటికే వంతెన అందుబాటులో ఉన్నందున నిర్మాణ వ్యయం కూడా తగ్గుతుందని అధికారులు భావించారని తెలిపారు. ఈ నేపథ్యంలో బ్రౌన్‌ఫీల్డ్ విధానంలో రహదారి నిర్మాణానికి 2023లో గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు . అయితే అనంతరం రాజకీయ, కార్పొరేట్ ప్రయోజనాల కోసం బ్రౌన్‌ఫీల్డ్ మార్గాన్ని గ్రీన్‌ఫీల్డ్‌గా మార్చే ప్రయత్నాలు జరిగాయని తులా మధుసూదన్‌రావు ఆరోపించారు.

ఈ విషయంలో అప్పటి మాజీ పార్లమెంట్ సభ్యుడు వివేక్ వెంకటస్వామితో కొంతమంది రాజకీయ నాయకులు చేతులు కలిపి, లక్షెట్టిపేట ప్రాంతంలో గోదావరి వెంబడి భూములు కలిగి ఉన్న కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రిని, అధికారులను తప్పుదారి పట్టించి బ్రౌన్‌ఫీల్డ్‌ను గ్రీన్‌ఫీల్డ్‌గా మార్చడంతో వందలాది మంది రైతులు భూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ వ్యవహారంపై రైతులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు రైతుల పక్షాన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. అయితే నేషనల్ హైవే అధికారులు కూడా కార్పొరేట్ శక్తులకు తలొగ్గి కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. రైతుల తరఫున వాదించిన న్యాయవాది సైతం కుట్రలో ఇరుక్కునే పరిస్థితి ఏర్పడటంతో కేసు నిర్వీర్యమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. కోర్టు రైతులకు నాలుగు వారాల గడువు ఇచ్చి, రైతులకు అనుకూలంగా వచ్చిన తీర్పుపై స్టే విధించిందని తెలిపారు. అయితే కోర్టు కేవలం స్టే విధించిందని, ప్రభుత్వానికి అనుకూలంగా రహదారి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ఎక్కడా ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోర్టు కేసు పూర్తిగా పరిష్కారమైనట్లుగా భావించి, రహదారి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో రైతులకు భూ సేకరణ నోటీసులు జారీ చేయడం, అవార్డులు అందజేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించడం సరికాదని తులా మధుసూదన్‌రావు అన్నారు. రైతుల జీవితాలు, వారి భవిష్యత్తు ఏమవుతుందనే విషయాన్ని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. 2014లో ఇదే జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, వారికి న్యాయం చేయాలని, గ్రీన్‌ఫీల్డ్‌ను విరమించు కుని బ్రౌన్‌ఫీల్డ్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వానికి లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. గతంలో రైతుల పక్షాన అభిప్రాయాలు వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రస్తుతం భూ సేకరణ ప్రక్రియను ఇంత వేగంగా ముందుకు తీసుకెళ్లడం వెనుక కారణాల పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. లక్షెట్టిపేటలోని



కార్పొరేట్ శక్తుల ప్రభావం కలెక్టర్‌పై కూడా ఉందేమోననే అనుమానం కలుగుతోందని ఆరోపించారు. గతంలో గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ విధానాల వల్ల ప్రభుత్వానికి కలిగే నష్టం, రైతులకు కలిగే నష్టాల విషయంలో స్పష్టంగా రైతుల పక్షాన నిలిచిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు వెంటనే స్పందించాలని తులా మధుసూదన్‌రావు కోరారు. అలాగే ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి కూడా తన నియోజకవర్గ పరిధిలో రైతులకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడి రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు వెంటనే జోక్యం చేసుకుని రైతులకు అండగా నిలవాలని, జారీ చేసిన భూ సేకరణ నోటీసులను ఉపసంహరించు కునేలా కలెక్టర్‌పై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గ్రీన్‌ఫీల్డ్‌ను బ్రౌన్‌ఫీల్డ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, బ్రౌన్‌ఫీల్డ్ విధానంలోనే నేషనల్ హైవే-63 నిర్మాణం జరిగేలా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమాన్ని కోరే పార్టీ అని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు తులా మధుసూదన్ రావుతో పాటు బాధిత రైతులు లగిశెట్టి రాజమౌళి, జనార్దన్‌రెడ్డి, మల్లేష్, ఉస్మాన్‌పాషా, లింగయ్య, పోచమ్మ, చాంద్‌మియా, సుశీల, నల్ల రమేష్, కొమ్ము సత్తయ్య, జి.మహేష్, ఎం.శ్రీను, దాస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల సామాజిక ఆసుపత్రి నిర్మాణ పనులను బుధవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణం, రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని తెలిపారు. ఆసుపత్రి ప్రహరీ గోడను అనుకొని ఏర్పాటుచేసిన టేలాను వెంటనే తొలగించాలని, అనుమతి లేకుండా టేలా ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెన్నూర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వెనుక బడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తో కలిసి సందర్శించి పాఠశాలలోని సిబ్బంది హాజరు పట్టిక, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల ని సూచించారు. మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాల ని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఒక వాట్సాప్ గ్రూప్ తయారుచేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, గైర్హాజరు, ఇతర సంబంధిత అంశాలను ప్రతిరోజు అందించాలని తెలిపారు. మండలంలోని కత్తరశాల గ్రామపంచాయ తీ కార్యాలయాన్ని సందర్శించి మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలో నిర్మిస్తున్న వి.ఓ. భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలో నెలకొన్న



ఇసుక కొరత సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండలంలోని సోమనపల్లి లో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలు అందేలా పనులను చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నెన్నెల మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ, విద్యా కార్యక్రమాల పురోగతిని బుధవారం పరిశీలించారు. చిత్తాపూర్ గ్రామపంచాయతీలో నిర్మాణంలో ఉన్న వి.ఓ. భవన నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న సేవలను పరిశీలించి, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. బేస్‌లైన్ పరీక్షల ఫలితాలను పరిశీలించి, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధనా ప్రణాళికలు రూపొందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ, ఫారాల స్వీకరణ, వివరాల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో పంట కుంట నిర్మాణ పనులను పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడి పంట కుంట వల్ల కలిగే





ప్రయోజనాలను వివరించారు. వర్షపు నీటిని సంరక్షించుకోవడంతో పాటు వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యత పెంచుకునేందుకు సమన్వయంతో కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నెన్నెల మండల సమాఖ్య ఆధ్వర్యంలోని యూనిఫాం కుట్టు కేంద్రాలను సందర్శించి యూనిఫాం కుట్టు పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పాటు నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. మిగిలిన పనులను వేగవంతం చేయాలని, విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల హాజరు, ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు, ఆపార్ ఎంట్రీ తదితర అంశాలపై సమీక్షించారు. విద్యార్థుల వివరాల నమోదులో ఎలాంటి జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఏపీవో, ఏపీఎం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత రికార్డుల పేరుతో హక్కులు హరించొద్దు!

## లంబాడీల ఎస్టీ సర్టిఫికెట్ల సమస్యపై ట్రైబల్ వెల్ఫేర్ కమిషనరేట్ ముట్టడి

**నేరడిగొండ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** లంబాడీల ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాల జారీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లంబాడి హక్కుల ఐక్యవేదిక (లైవ్) ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ కమిషనరేట్‌ను ముట్టడించారు. ఆదిలాబాద్ జిల్లా, నేరడిగొండ మండలానికి చెందిన లైవ్ ప్రతినిధులు హైదరాబాద్‌కు తరలివెళ్లి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌ను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు.పాత రికార్డులు అందుబాటులో లేవనే కారణంతో అర్హులైన లంబాడీ కుటుంబాలకు ఎస్టీ సర్టిఫికెట్లు జారీ కాకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్య, స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్ వంటి ప్రయోజనాలను కోల్పోతున్నారని ప్రతినిధులు తెలిపారు. అదేవిధంగా నిరుద్యోగులు ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ ప్రయోజనాలు పొందలేక నష్టపోతున్నారని పేర్కొన్నారు. సమస్యపై కమిషనర్ సానుకూలంగా స్పందించి, త్వరలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు లైవ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ తెలిపారు.

**పాత రికార్డుల నిబంధనలు పునఃపరిశీలించాలి**

చారిత్రకంగా లంబాడీలు పశుపోషణ, అటవీ ఆధారిత వృత్తులు, వ్యవసాయ కూలీ పనులపై ఆధారపడి జీవించేవారని ప్రతినిధులు తెలిపారు. 1950ల కాలంలో అనేక పేద కుటుంబాల వద్ద






పహాణీలు, భూ రికార్డులు, పట్టాదార్ పాస్‌బుక్కులు వంటి పత్రాలు అందుబాటులో ఉండేవి కావన్నారు. అప్పటి సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పాత రికార్డులు లేని కుటుంబాల అర్హతను ప్రత్యామ్నాయ ఆధారాలతో నిర్ధారించాలని కోరారు.

**1977 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవాలి**

పాత రికార్డులు లేని కుటుంబాల విషయంలో గ్రామస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి స్థానిక పెద్దలు, గ్రామస్తుల వివరాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1977 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణిక ఆధారంగా పరిగణించడంతో పాటు పాత ప్రభుత్వ, పాఠశాల రికార్డులను పరిశీలించాలని కోరారు.ఎస్టీ సర్టిఫికెట్ల జారీ విషయంలో అన్ని ఎస్టీ తెగలకు ఒకే నిబంధనలు, ఒకే విధానం, ఒకే న్యాయం అమలు చేయాలని లైవ్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఒక తెగకు ఒక నిబంధన, మరో తెగకు మరో విధానం ఉండకూడదన్నారు. కుల ధ్రువీకరణ ప్రక్రియలో సమానత్వం, పారదర్శకత ఉండేలా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు.అర్హులైన గిరిజనులకు సకాలంలో ఎస్టీ సర్టిఫికెట్లు అందేలా నిబంధనలను సరళతరం చేయాలని, సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితిని నివారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకుని విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైవ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్, రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త రమేష్ నాయక్, సోమేష్ నాయక్, మండల ఇంచార్జ్ అరవింద్ జాదవ్, చౌహాన్ విలాస్, రాందాస్ రాథోడ్, జాదవ్ ప్రవీణ్, మంగులాల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన గోపి సాగర్‌కు వెంటనే ఆపరేషన్ చేయాలి

**మేస్త్రి, ఇంటి యజమాని నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి..**

**మంచిర్యాల అడ్డా కార్మికులందరికీ ఉచితంగా లేబర్ కార్డులు ఇవ్వాలి**

**హెచ్ఎంఎస్ నాయకులు**



**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల అడ్డా దినసరి భవన నిర్మాణ కార్మికుడు గోపి సాగర్‌కు జరిగిన ప్రమాదంపై సంబంధిత అధికారులు, సెంట్రింగ్ మేస్త్రి, ఇంటి యజమాని వెంటనే స్పందించి ఆయనకు అవసరమైన ఆపరేషన్ చేయించి, పూర్తి వైద్య ఖర్చులు భరించాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేసింది. ఈ నెల 13వ తేదీన సెంట్రింగ్ పనిలో భాగంగా మూడో అంతస్తులో విధులు నిర్వహిస్తున్న సమయంలో గోపి సాగర్ ప్రమాదవశాత్తు పై నుంచి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన రెండు చేతులు, వెన్ను, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం మంచిర్యాలలోని హెల్త్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద విషయం హెచ్ఎంఎస్ నాయకుల దృష్టికి వచ్చిన వెంటనే రాష్ట్ర నాయకులు వెల్దె సుదర్శన్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ ఆసుపత్రికి వెళ్లి గోపి సాగర్‌ను పరామర్శించి, ఆయనకు అందుతున్న వైద్యం, ప్రమాదానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రమాదం జరిగి సుమారు 20 రోజులు కావస్తున్నప్పటికీ అత్యవసరంగా చేయాల్సిన ఆపరేషన్ ఆలస్యం కావడం బాధాకరమన్నారు. సెంట్రింగ్ మేస్త్రి, ఇంటి యజమాని వెంటనే స్పందించి గోపి సాగర్‌కు అవసరమైన ఆపరేషన్ చేయించడంతో పాటు వైద్య ఖర్చులను భరించాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గోపి సాగర్‌కు న్యాయం జరిగేంత వరకు హెచ్ఎంఎస్ పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన కుటుంబ సభ్యులకు నాయకులు హామీ ఇచ్చారు. గోపి సాగర్‌కు లేబర్ కార్డు లేకపోవడం వల్ల ప్రమాదం జరిగిన సమయంలో ప్రభుత్వపరంగా అందాల్సిన అనేక సంక్షేమ ప్రయోజనాలను పొందలేని పరిస్థితి ఏర్పడిందని హెచ్ఎంఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల అడ్డాపై ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ దినసరి కార్మికులు పని కోసం వస్తున్నారని, వారిలో అనేకమందికి లేబర్ కార్డులు లేకపోవడం ఆందోళనకరమన్నారు. సంబంధిత లేబర్ అధికారులు వెంటనే మంచిర్యాల అడ్డాపై ప్రత్యేక విచారణ నిర్వహించి, అర్హులైన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఉచితంగా లేబర్ కార్డులు జారీ చేయాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేసింది. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గోపి సాగర్‌కు వెంటనే ఆపరేషన్ చేయించి పూర్తి వైద్య సహాయం, న్యాయం అందించాలని, మంచిర్యాల అడ్డాలోని కార్మికులందరికీ లేబర్ కార్డులు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ తెలిపారు.

# విద్యార్థులకు యుఫాంలు పంపిణి



**ఇచ్చోడ. సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి)** ఇచ్చోడ మండలంలోని ఆడేగాం (కె )గ్రామంలోని ఏం. పి. పి ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు యూనిఫాంలు మరియు షూలు. సాక్స్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్. రేసు అనసూయ ఉపసర్పంచ్ బద్దం రాంచందర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు బుచ్చిబాబు. వాణిశ్రీ పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి. కారోబార్ గంగయ్య. గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభ ఉపకార వేతన పరీక్ష దరఖాస్తు గడువు పొడిగింపు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య**






**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం కింద 2026--27 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న పరీక్షకు దరఖాస్తు గడువును పొడిగించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని మోడల్ పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ నెల 5వ తేదీలోగా ఆన్‌లైన్‌లో బీఎస్ఈ తెలంగాణ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ నెల 8వ తేదీలోగా ఆన్‌లైన్ దరఖాస్తుల హార్డ్ కాపీలను జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. జనరల్, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులు రూ.50 పరీక్ష రుసుమును ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కువ మంది అర్హులైన విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకునేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, నవంబర్ 2025లో ఈ పథకం కింద ఎంపికై ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు నూతనంగా, గతంలో ఎంపికై ప్రస్తుతం 10, 11, 12వ తరగతులు చదువుతున్న విద్యార్థులు రెన్యువల్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తులను పాఠశాల స్థాయి నోడల్ అధికారి అక్టోబర్ 15వ తేదీలోగా పరిశీలించి, అనంతరం హార్డ్ కాపీలను జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య కోరారు.

# లోక్ అదాలత్ సమన్వయానికి 5న సమావేశం

**రాజీమార్గమే లక్ష్యం.. 5న అధికారులతో భేటీ**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)** రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారానికి ఈ నెల 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కోసం ఈ నెల 5న సమన్వయ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానం భవనంలో ఉదయం 11 గంటలకు బార్ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, బీమా సంస్థల స్టాండింగ్ కౌన్సిల్ ప్రతినిధులతో సమావేశం జరుగుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు పోలీసు, అబ్కారీ, అటవీ శాఖల అధికారులతో సమన్వయ భేటీ నిర్వహించనున్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్, ప్రీ-లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూ సమస్యలు, వివాహ, కుటుంబ వివాదాలు, మోటార్ వాహన ప్రమాదాలు, ఎన్ఐ యాక్ట్, చిట్‌ఫండ్, చెక్ బౌన్స్ తదితర కాంపౌండబుల్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని న్యాయమూర్తి సూచించారు.

# మొక్కలను కాపాడడం మన అందరి బాధ్యత

**సర్పంచ్ దడిగె జయలలిత**




**లోకేశ్వరం సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)** మానవ మనుగడకు మొక్కలు జీవనధారామని వాటిని కాపాడడం మనందరి బాధ్యతని అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగ జయలలిత అన్నారు బుధవారం రోజున వన మహోత్సవం కార్యక్రమంలో నాటిన మొక్కలను వర్షాలు కురవకపోవడంతో ట్యాంకర్ తో నీటిని సరఫరా చేయడం జరిగిందని ఆమె తెలిపారు

# గ్రామస్థులకు వి.జి.పి.పి పైన అవగాహన కల్పించిన ఎంపీడీవో అరుణా రాణి.



**దిలావర్ పూర్ , సెప్టెంబర్ 2,( ప్రజాజ్యోతి ).** దిలావర్‌పూర్ మండలంలోని సముందర్‌పల్లి గ్రామపంచాయతీ భవనంలో బుధ వారం నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీవో అరుణా రాణి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కొరకు వికసిత గ్రామ పంచా యతీ ప్రణాళిక (వి.జి.పి.పి) రూపొందించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థులకు వి.జి.పి.పి పై అవగాహన కల్పించారు. గ్రామంలోని తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం, ఉపాధి, వ్యవసాయం తదితర రంగాల్లో ఉన్న అవసరాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ ప్రణాళిక రూపొందించనున్నట్లు ఆమె వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అవసరాలను గుర్తించి, అభివృద్ధి పనులకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల పథకాలను సమన్వయం చేసుకుని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థులు తమ అవసరాలు, సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రణాళికలో పొందుపరిచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ గ్రామసభలో రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్రాష్ట్ర సైబర్ నేరగాడు అరెస్ట్

**ఇన్స్టాగ్రామ్‌లో మొబైల్ స్పేర్ పార్ట్స్ పేరుతో మోసాలు దేశవ్యాప్తంగా 140 మంది బాధితుల వద్ద రూ.5.30 కోట్లకు పైగా మోసం**

**ఇచ్చోడకు చెందిన వ్యాపారి వద్ద రూ.2.18 లక్షల సైబర్ మోసం నిందితుడి వద్ద రెండు మొబైల్ ఫోన్లు, రూ.1 లక్ష నగదు స్వాధీనం**

**సైబర్ మోసం జరిగిన వెంటనే 1930కు సంప్రదించాలి ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్టాగ్రామ్‌లో మొబైల్ స్పేర్ పార్ట్స్, యాక్సెసరీ స్ విక్రయాల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరగాడిని జిల్లా  పోలీసులు అరెస్ట్ చేశారు. దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలలో సుమారు 140 మంది బాధితులను మోసం చేసి రూ.5.30 కోట్లకు పైగా మోసానికి పాల్పడిన నింది తుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ.1,00,000 నగదును స్వాధీనం చేసుకున్నారు.

**వివరాలు ఇలా ఉన్నాయి**

**ఈ కేసులో బాధితుడు సమీర్ సయ్యద్ (25) హఫీజ్ సయ్యద్, వృత్తి: వ్యాపారం, నివాసం:** వడ్డూర్ గ్రామం, నేరడిగొండ మండలం ప్రస్తుతం బర్కత్ పుర కాలనీ, ఇచ్చోడ మండలం. బాధితుడు గత రెండు నెలలుగా శివాజీ చౌక్‌లోని సురక్ష హాస్పిటల్ సమీ పంలో ఎజడ్ పేరుతో మొబైల్ షాప్ నిర్వహిస్తున్నాడు. గత జూలై 25న మొ బైల్ ఛార్జర్లు, డిస్‌ప్లేలు, ఇతర యాక్సెసరీస్ అవసరం కా వడంతో బాధితుడు ఇన్ స్టా గ్రామ్‌లో మొబైల్ స్పేర్ పార్ట్స్ కోసం వెతికాడు. ఈ క్రమంలో 4780 అనే ఇన్స్టాగ్రామ్ ఐడీ ద్వారా  పేరుతో ఉన్న మరో ఐడీని గుర్తించాడు. అందులో ఉన్న నంబర్‌కు ఫోన్ చేయగా, మొబైల్ స్పేర్ పార్ట్స్, యాక్సె సరీస్ అందుబాటులో ఉన్నాయని, ముందుగా ఆన్ లైన్‌లో డబ్బులు చెల్లిస్తే కొరియర్ ద్వారా సరుకులు పంపిస్తామని నిందితులు నమ్మించారు. వారి మాటలను నమ్మిన బాధితుడు జూలై 25 నుంచి ఆగస్టు 8 వరకు పలు విడతల్లో వారు సూచించిన కోడ్ కుమొత్తం రూ.2,18,000 ఆన్‌లైన్‌లో చెల్లించాడు అనంతరం నిందితులు వాట్సాప్ ద్వారా కొరియర్ రసీదును పంపించి, ద్వారా సరుకులు అందుతాయని తెలిపారు. రవాణా సమస్యల కారణంగా ఆలస్యం అవుతుందని చెబుతూ బాధితుడిని



మరింత నమ్మించారు. ఆగస్టు 22న సమీపంలోని కార్యాలయానికి వెళ్లి సరుకులు తీసుకోవాలని నిందితులు చెప్పడం తో బాధితుడు ఇచ్చోడ, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఆకార్యాలయం కోసం వెతికాడు. అయితే అలాంటి కార్యాలయం కనిపించకపో వడంతో తాను మోసపోయినట్లు గు ర్తించాడు. వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇచ్చోడపో లీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాల తో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. దర్యాప్తులో నిందితుడు దేశవ్యాప్తంగా ఇదే తరహాలో 19 రాష్ట్రాల్లో140 మందిని మోసం చేసినట్లు, సుమారు 140 మంది బాధితుల వద్ద రూ.5,30,33, 49 4 /- కోట్లకు పైగా మోసం చేసినట్లు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

**అరెస్ట్ చేసిన నిందితుడు**

**ప్రకాశ్ కుమార్ (22) హరిరామ్ జీ, వృత్తి:** మొబైల్ షాప్ వ్యాపారం, నివాసం: కిలావా, దబల్, సాంచోర్, జాలోర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.

**స్వాధీనం చేసుకున్న ఆస్తి:**




రూ 1 లక్ష నగదు,రెండుమొ బైల్ ఫోన్లు, అని వివరించారు. బుదవారం స్థానిక పోలీస్ హెడ్‌క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పత్రికా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సోషల్ మీడియా వేదికల్లో తక్కువ ధరలకు మొబైల్ స్పేర్ పార్ట్స్, ఇతర వస్తువులు అందిస్తామని చెప్పే వ్యక్తులను న మ్మిముందుగా డబ్బులు చెల్లించవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే సమయంలో విక్రేత వివరాలను పూర్తిగా పరిశీలించి, అనుమానాస్పద లింకులు, కోడ్లు లేదా వ్యక్తిగత ఖాతాలకు డబ్బులు పంపకుండా జాగ్రత్త వ హించాలని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గు రైన వెంటనే ఆలస్యం చేయ కుండా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే, మో సపోయిన మొత్తాన్ని నిలుపుదల చేసి తిరిగి పొందే అవకాశం అంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎ ఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడ ఎస్హెచ్ఓ ఇన్స్పెక్టర్ కే.నరేష్ కుమార్, సైబర్ క్రైమ్ ఎస్ఐ గోపీ కృష్ణ, సిబ్బంది మాజిద్, త్రిశూల్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్**

**ఉపకేంద్రం, పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ**

**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను వందశాతం లక్ష్యాలతో అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇటిక్యాల ఉపకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటిక్యాల సబ్‌సెంటర్‌లో మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మౌనిక, ఆరోగ్య కార్యకర్త విజయదర్శినితో ఉపకేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, వ్యాక్సినేషన్ కార్యక్రమం, గర్భిణులు, చిన్నారులకు సంబంధించిన వివరాలను డీఎంహెచ్ఓ తెలుసుకున్నారు. ప్రతి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముందే పిల్లలు, గర్భిణుల వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అర్హులైన వారికి అవగాహన కల్పించి వ్యాక్సినేషన్ చేయించాలని ఆదేశించారు. ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రోజువారీ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, ముఖ్యంగా యూవిన్ పోర్టల్‌లో వ్యాక్సినేషన్ వివరాలను నమోదు చేయకపోతే టీకా వివరాలు రిజిస్టర్ కావని తెలిపారు. కాబట్టి ప్రతి టీకా వివరాన్ని తప్పనిసరిగా యూవిన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా అనుమానితులను గుర్తించడం, పరీక్షలు నిర్వహించడం, వ్యాధిగ్రస్తులకు మందులు అందించడం, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే 14 సంవత్సరాలు నిండిన బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇప్పించి సర్వైకల్ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించాలని, తల్లిదండ్రులకు కూడా హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలని కోరారు. ఉపకేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉండి సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ హెచ్చరించారు. అనంతరం వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ నరేందర్ రాథోడ్, వైద్యాధికారి డాక్టర్ సమత, వైద్య సిబ్బంది, నర్సింగ్ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. పీహెచ్‌సీలో అందిస్తున్న వైద్య సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పీహెచ్‌సీలోని ల్యాబ్, మందుల నిల్వ గది, ఓపీ, ఇన్‌పేషెంట్ గదులను తనిఖీ చేసిన ఆయన పరిసరాల్లో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



వనమహోత్సవంలో భాగంగా పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటడాన్ని అభినందించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది నిరంతరం కృషి చేయాలని, వైద్య ఆరోగ్యశాఖతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ, మున్సిపల్, ఐసీడీఎస్, విద్యాశాఖల సమన్వయంతో ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, సీహెచ్ఓ శ్రీ నామదేవ్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**అత్యాశకు పోతే సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం సైబర్ నేరాలపై అవగాహనతో కూడిన పోస్టర్ ఆవిష్కరణ**

**సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలి సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 ను సంప్రదించాలి**

**ప్రతినెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగృతి దివస్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ప్రతినెల మొదటి బుధవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు కార్యాలయాల పరిధిలో నిర్వహించే సైబర్ జాగృతి దివస్ సందర్భంగా బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ము ఖ్యఅతిథిగా హాజరై విద్యా ర్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సం దర్భం గా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేప థ్యంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడి యాను అప్రమత్తంగా వినియోగించాలని, గుర్తుతెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు, మెసేజ్‌లు, లింకులు, ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల్లో అత్యాశకు గురైతే మోసపోయే అవకాశం ఉందని గుర్తించాలి అని సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని అధిక లాభాలు వస్తాయని చెప్పే ఆఫర్లను నమ్మవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్లు వివిధ ప్రాంతాల్లో, కొన్ని సందర్భాల్లో విదేశాల్లో ఉండి కూడా నేరాలకు పాల్పడుతు న్నారని, వారి పట్ల అప్రమత్తత, అవగాహనతోనే సైబర్ మోసాలను అడ్డుకోవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

**ముఖ్యంగా జరుగుతున్న సైబర్ మోసాలు**

కేవైసీ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు, ఫేక్ బాబా/ఆధ్యాత్మిక మోసాలు, సోషల్ మీడియా ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, మ్యాట్రి మోని ఫ్రాడ్, నకిలీ లింకులు, మెసేజ్‌ల ద్వారా జరిగే మోసాలు వంటి సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ నైలు, ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్ స్పెక్టర్ బి. సునీల్ కుమార్, ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అతిక్ బేగం, 4 ఏఎస్ఐ సురేందర్, పోలీసు సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలకు 1000 రోజులు పూర్తవుతున్నా ఎందుకు అమలు చేయడం లేదు

**మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ర**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్‌కుమార్**

**420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శనతో కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ నిరసన**

**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై నిరసనగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంను బుధవారం చేపట్టారు. పట్టణం లోని వెంకటేశ్వర చౌరస్తా నుంచి మార్కెట్ రోడ్డు, బస్టాండ్ మీదుగా బెల్లంపల్లి చౌరస్తా వరకు భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ, కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నడిపెల్లి దివాకర్‌రావు, నడిపెల్లి విజిత్‌కుమార్ లు మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలు, 420 హామీలను ప్రకటించి, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వాటిని అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పిన హామీలకు 1000 రోజులు పూర్తవుతున్నా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, ప్రతిపక్షాలను విమర్శించడం, అక్రమ కేసులు పెట్టడం వంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుపై తీవ్ర ఆరోపణలు చేసిన వారు ఆయనను 'ఏ1 ఎమ్మెల్యే'గా అభివర్ణించారు. మంచిర్యాల నియోజక వర్గంలో బీఆర్ఎస్ నాయకులను బెదిరించడం, దాడులు చేయడం, ఎదిరించిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపించడం తప్ప ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన చేసిందేమీ లేదని ఆరోపించారు. అధికారులను, గుండాలను అడ్డుపెట్టుకొని మంచి ర్యాలలో అన్ని వర్గాల ప్రజల నుంచి రూ. 500 కోట్లు దోచుకున్నారని వారు ఆరోపించారు. జీఓ 22ఏ ద్వారా 10,332 ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చి, ప్రజల నుంచి మరోసారి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి పథకంలో గతంలో ఇచ్చిన నగదుతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇకపై పంపిణీ చేసే కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని, లేనిపక్షంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాలను మహిళలతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బీమా కింద రూ. 5 లక్షలు అందించేదని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బీమాకు కనీసం ప్రీమియం కూడా చెల్లించడం లేదని ఆరోపించారు. జీఓ 97 ద్వారా పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అయోమయం లోకి నెట్టారని ఆరోపించారు. ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. అన్ని వర్గాలను మోసం చేసిన రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు అర్హత లేదని, వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను సొంత పార్టీ ఎమ్మెల్యేలు,



మంత్రుల కుటుంబ సభ్యులు కూడా ఎదిరిస్తున్నారని వారు పేర్కొన్నా రు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు వ్యవహరిస్తున్న తీరుపై సొంత పార్టీ నేతల్లోనే వ్యతిరేకత వ్యక్తమవుతోందని అన్నారు. ప్రేమ్‌సాగర్‌రావు పాలనలో మొదట ప్రతిపక్ష నాయకులపై, ఆ తర్వాత ప్రజలపై దాడులు జరిగాయని, ఇప్పుడు సొంత పార్టీ నాయకులపై కూడా దాడులు చేసే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించా రు. తెలంగాణ రాష్ట్రానికి ఏ1 రేవంత్‌రెడ్డి, మంచిర్యాల జిల్లాకు ఏ1 ప్రేమ్‌సాగర్‌రావు అని విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, ఇకపై ఆయనను 'కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు'గా కాకుండా 'ఏ1 ప్రేమ్‌సాగర్‌రావు'గా పిలవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, టీబీజీకేఎస్ నాయకులు, పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, విద్యార్థి నాయకులు, యువజన విభాగం నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీ తొలగింపులో రోజువారీ లక్ష్యాలు సాధించాలి

**ఎస్ఆర్పీ ఓసీని పరిశీలించిన సింగరేణి డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర్లు**



**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా సింగరేణి డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర్లు బుధవారం ఎస్ఆర్పీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ కార్యాలయంలో ఆఫ్‌లోడింగ్ కాంట్రాక్ట్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంట్రాక్ట్ ఒప్పందం మేరకు జరుగుతున్న ఓబీ తొలగింపు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒప్పంద నిబంధనలకు అనుగుణంగా ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యం మేరకు ఓబీ తొలగింపు పనులు చేపట్టాలని కాంట్రాక్ట్ ప్రతినిధులకు సూచించారు. అనంతరం ఓసీలోని రెండు ఆఫ్‌లోడింగ్ పనిస్థలాలను డైరెక్టర్ పీపీ స్వయంగా పరిశీలించారు. సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేలా రోజువారీ ఓబీ తొలగింపు లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా క్వారీల్లో నిలిచిన నీటిని త్వరితగతిన తొలగించేందుకు పంపింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. నీటి నిల్వల కారణంగా బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, మేనేజర్ శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ సురేష్, ప్రాజెక్ట్ ఇంజినీర్ నాగరాజు, సర్వే ఆఫీసర్ సంపత్ కుమార్, రక్షణ అధికారి శ్రీధర్, ఆఫ్‌లోడింగ్ కాంట్రాక్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు

## వైఎస్సార్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళి



**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గౌరవ మంత్రివర్యులు డా. గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, డీసీసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని సత్యసాయి సేవా సమితి అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ ప్రజలకు అందించిన సేవలను, ఆయన సంక్షేమ పాలనను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి మహానేతకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మున్సిపల్ చైర్పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు అంబటి శంకర్, ఎం.డి. అజ్జిమ్ ఉద్దీన్, చెన్నూరి స్వప్న రాజేష్, సుద్దనపల్లి సునీత సుశీల్, ఆప్షన్ సభ్యులు సయ్యద్ సాహిర్, ఎం.డి. ఖాజా బేగం ఖలీల్, సాధనమైన కృష్ణ, చెన్నూర్ పట్టణ కన్వీనర్ లింగంపల్లి మహేష్, ఎం.డి. బషీర్, చీరల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.

**జన్నారం,సెప్టెంబర్2(ప్రజాజ్యోతి)**జన్నారం మండలంలోని కిష్టాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కిష్టాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా శాకాపురం రవీందర్, ఉపాధ్యక్షుడిగా ధర్మాజీ సత్తయ్య, కార్యదర్శిగా గుమ్ముల తిరుపతి, డైరెక్టర్ గా ధర్మాజీ భీమరాజు, కునారపు భీమరాజు, సాకపురం లింగయ్య, కునారపు వెంకటేష్, ఆకుల నరసయ్య, గుమ్ముల రాజేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ మత్స్య కారుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు ఘనంగా సన్మానించారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.. లేకుంటే ఉద్యమం ఉధృతం

**ఆర్డీవో కార్యాలయంలో ఏడో రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళన**





**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు మంచిర్యాల జిల్లాలో కొనసాగుతున్నాయి. రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు మంచిర్యాల ఆర్డీవో కార్యాలయంలో జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఉద్యోగులు ఏడో రోజు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతన సవరణ సంఘం నివేదికను వెంటనే అమలు చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు కరువు భత్యాలను విడుదల చేయాలని, నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, రూ. 12 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు 17 శాతం ఇంటి అద్దె భత్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు సెప్టెంబర్ 10వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గడియారం శ్రీహరి హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి కే. రమేష్, ఉద్యోగులు రవి కిషోర్, సతీష్, పద్మశ్రీ, వెంకటేష్, మల్లేష్, జనార్దన్, జీనత్, షారుక్, మహేందర్, అరుణ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## తర్నం కే లో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన



**నేరడిగొండ, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):** ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియలో భాగంగా మండలంలోని తర్నం కే గ్రామంలో బుధవారం హియరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటరు జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించిన సవరణలు, అభ్యంతరాలను అధికారులు పరిశీలించారు. గ్రామ ప్రజల నుంచి అవసరమైన వివరాలను సేకరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్, ఎంఆర్ఐ మమత, గ్రామ సర్పంచ్ అల్లూరి నీరజ శివారెడ్డి గ్రామ పాలన అధికారి ఆడెపు రాజారామ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజకుమార్, బీఎల్ఓ ఉమాతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకంఅమ లును వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రి యను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇ ళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై హౌసింగ్ పిడి, ఎంపిడివోలు, మున్సిపల్ అధికారు లు, హౌసింగ్ ఏ ఈ లు, డి ఈ లతో ఎమ్మెల్యే పాయల్ శంకర్ సమీక్ష సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాలు, మున్సిపల్ పరిధిలో లబ్ధిదారుల ఎంపి క, గెజిటెడ్ అధికారుల వెరి ఫికేషన్, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిస్థితి, ఇళ్ల నిర్మాణం తదితర అంశాల పై ఎమ్మెల్యే సమీక్షించారు. వెరిఫికేషన్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులను త్వరగా గుర్తించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను కోరారు. అదేవిధంగా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను ప్రారంభిం చేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాల ని, ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత స మయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మె ల్యే సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పిడి హౌసింగ్, ఎంపిడిఓలు, మున్సిపల్ అధికారులు, హౌసింగ్ ఏఈలు, డిఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నేత్రదానం ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

## మరణానంతరం తమ నేత్రాలను దానం చేసేందుకు ముందుకు రావాలి డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్

### నేత్రదానంపై అవగాహనతో పాటు 35 మంది విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ





**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** నేత్రదానం ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, మరణానంతరం తమ నేత్రాలను దానం చేసేందుకు ముందుకు రావాలని మంచిర్యాల జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపు నిచ్చారు . నేత్రదానం పక్షోత్సవాల్లో భాగంగా మంచిర్యాల పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో నేత్రదానం, కంటి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలల కోఆర్డినేటర్ శ్రీ అశోక్తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ నేత్రదానం ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకొని, మరణానంతరం తమ నేత్రాలను దానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. నేత్రదానం ద్వారా చూపు కోల్పోయిన వారికి వెలుగును అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. పాఠశాలలో సుమారు మూడు నెలల క్రితం ఆర్‌బీఎస్‌కే, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాకు 850 కంటి అద్దాలు అందగా, ఈరోజు ఈ పాఠశాలలో కంటి సమస్యలు ఉన్న 35 మంది విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. విద్యార్థులకు కంటి అద్దాల ఉపయోగం, వాటిని సక్రమంగా ఉపయోగించుకోవాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. కంటి సంబంధిత వ్యాధులు రాకుండా పౌష్టికాహారం తీసుకోవడం, ఆకుకూరలు, పండ్లు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం ముఖ్యమని సూచించారు. అదేవిధంగా సెల్‌ఫోన్లను గంటల తరబడి చూడటం వల్ల కంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వాటి వినియోగాన్ని పరిమితం చేయాలని విద్యార్థులకు సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఆహార పదార్థాలను శుభ్రంగా, సురక్షితంగా ఉంచుకోవాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తీసుకోరాదని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరిశుభ్రమైన మంచినీటిని మాత్రమే తాగాలని తెలిపారు. పాఠశాల వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వంట పాత్రలు, తాగునీటి పాత్రలను శుభ్రంగా ఉంచాలని, కూరగాయలను పరిశీలించి వినియోగించాలని సిబ్బందికి సూచించారు. ప్రత్యేక వంటకాలు తయారు చేసే సమయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంట సిబ్బందికి కూడా ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యులు, వైద్య సిబ్బంది, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సీహెచ్‌వోలు నాందేవ్, కాకిరాల వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, జిల్లా అంధత్వ నివారణ కోఆర్డినేటర్ శ్రీ శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నేత్రదానం, కంటి ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తదితర ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ పరంగా అందించిన కంటి అద్దాలను పంపిణీ చేశారు.

## మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గో విజ్ఞాన పరీక్షలు

### డిప్యూటీ కలెక్టర్ చంద్రయ్య ఐఏఎస్‌కు వినతిపత్రం అందజేసిన గో సేవా ప్రముఖ్ వేముల హరి ప్రసాద్



**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో గో విజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జిల్లా గో సేవా సంయోజక్ వేముల హరి ప్రసాద్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ చంద్రయ్య ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై డిప్యూటీ కలెక్టర్ సానుకూలంగా స్పందించి జిల్లా వ్యాప్తంగా గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి మంజూరు చేశారు. ఈ సందర్భంగా వేముల హరి ప్రసాద్ మాట్లాడుతూ నేటి యువత, చిన్నారులకు భారతీయ సంస్కృతి, గో మహత్యం, గోవు యొక్క శాస్త్రీయ, ఆధ్యాత్మిక, ఆర్థిక ప్రాధాన్యతను తెలియజేయడమే గో విజ్ఞాన పరీక్షల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుంచే దేశభక్తి, దైవభక్తి, మానవతా విలువలు అలవడాలని అన్నారు. గోవు కేవలం పశువు మాత్రమే కాదని, భారతీయ సంస్కృతికి ప్రతీకగా, రైతుకు వెన్నెముకగా, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ఆధారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గో విజ్ఞాన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గో విజ్ఞాన పరీక్షల ద్వారా విద్యార్థులకు గో ఆధారిత వ్యవసాయం, పంచగవ్య వైద్యం, గో ఉత్పత్తుల ప్రాముఖ్యత, వేదాల్లో గోవుకు ఉన్న స్థానం తదితర అంశాలపై అవగాహన పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం పరీక్షకే పరిమితం కాకుండా సాంస్కృతిక జాగృతి కార్యక్రమంగా కొనసాగుతుందన్నారు. జిల్లాలో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని వేముల హరి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గో సేవా ప్రముఖ్ వేముల హరి ప్రసాద్‌తో పాటు మణికంఠ, మర్రి స్వామి, సంగెం శ్రీధర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహా ధర్నా విజయవంతానికి

### భాగ్యనగర్ రైలు కేటాయించాలని వినతి



**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయడానికి మంచిర్యాల జిల్లా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా టీజీఈజేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు వినతి పత్రం సమర్పించారు. సెప్టెంబర్ 10న మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు వెళ్లే భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలును పూర్తిగా టీజీఈజేఏసీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల కోసం కేటాయించాలని అధికారులను కోరారు. చలో హైదరాబాద్ మహా ధర్నాకు మంచిర్యాల జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రైల్వే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా కో చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, వైస్ చైర్మన్ నాగుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక.. ప్రజాస్వామ్యానికి కాపలాదారు జర్నలిస్టు

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా భావించే జర్నలిజం సమాజంలో ఎంతో కీలకమైన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావడమే జర్నలిస్టు ప్రధాన కర్తవ్యం. అధికార కార్యాలయాల్లో కూర్చొని కనిపించని సమస్యలు.. మారుమూల గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు.. సామాన్యుడి బాధలు.. రైతుల కష్టాలు.. విద్యార్థుల సమస్యలు.. ప్రభుత్వ పథకాల అమలులోని లోపాలు.. అధికారుల నిర్లక్ష్యం.. ఇలా సమాజానికి సంబంధించిన ప్రతి అంశాన్ని ప్రజల ముందుకు తీసుకురావడంలో జర్నలిస్టు పాత్ర ఎంతో గొప్పది. జర్నలిస్టు చేతిలోని కలం సాధారణ కలం కాదు.. అది ప్రశ్నించే ఆయుధం. అయితే ఆ కలం ఎప్పుడూ వాస్తవాల ఆధారంగానే పనిచేయాలి. ఒక వార్త వెనుక ఒక వ్యక్తి జీవితం, ఒక కుటుంబం ఆశ, ఒక గ్రామం సమస్య, ఒక ప్రాంతం భవిష్యత్తు దాగి ఉండొచ్చు. అందుకే జర్నలిస్టు ప్రతి విషయాన్ని బాధ్యతగా పరిశీలించి, నిజానిజాలను తెలుసుకుని వార్తను ప్రజలకు అందించాలి. సంచలనం కోసం కాకుండా ప్రజా ప్రయోజనం కోసం పనిచేసే జర్నలిజమే సమాజానికి నిజమైన సేవ. గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టుల పాత్ర మరింత ప్రత్యేకమైనది. పెద్ద నగరాల్లో కనిపించే సమస్యలకు వెంటనే పరిష్కారం కోసం అనేక మార్గాలు ఉంటాయి. కానీ మారుమూల గ్రామాల్లో ప్రజలు తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులు ఉంటాయి. అలాంటి సమయంలో జర్నలిస్టు వారి తరపున నిలబడి సమస్యను వెలుగులోకి తీసుకువస్తాడు. రోడ్డు లేకపోవడం నుంచి తాగునీటి సమస్య వరకు.. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత నుంచి ఆసుపత్రుల్లో సౌకర్యాల లోపం వరకు.. రైతుల ఇబ్బందుల నుంచి పారిశుద్ధ్య సమస్యల వరకు ప్రజల ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టు కీలక పాత్ర పోషిస్తాడు. ఒక మంచి వార్త కేవలం పత్రికలో ప్రచురితమై మరుసటి రోజు కనుమరుగయ్యే విషయం కాదు. అది అధికారులను స్పందించేలా చేయాలి.. ప్రజల్లో అవగాహన కల్పించాలి.. తప్పులను సరిదిద్దే పరిస్థితిని తీసుకురావాలి. సమస్యను చూపించడమే కాకుండా, దానికి పరిష్కారం దిశగా చర్చను ప్రారంభించగలిగితే ఆ వార్తకు మరింత విలువ ఉంటుంది. అందుకే జర్నలిస్టు వార్త రాసే వ్యక్తి మాత్రమే కాదు.. సమాజాన్ని పరిశీలించే వ్యక్తి, ప్రజల సమస్యలను అర్థం చేసుకునే వ్యక్తి, పాలనను ప్రశ్నించే వ్యక్తి, మార్పుకు వేదికగా నిలిచే వ్యక్తి. అయితే జర్నలిజంలో బాధ్యత, నిష్పాక్షికత, వాస్తవ నిర్ధారణ ఎంతో అవసరం. వ్యక్తిగత అభిప్రాయాలను వార్తలపై రుద్దకుండా, ఎవరి పక్షానా అనవసరంగా నిలవకుండా, ఇరుపక్షాల వాదనలను తెలుసుకుని వాస్తవాలను ప్రజల ముందుంచడం జర్నలిస్టు విశ్వసనీయతను పెంచుతుంది. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం ఎంత ముఖ్యమో.. సామాన్యుడి మంచి పనిని గుర్తించి వెలుగులోకి తీసుకురావడం కూడా అంతే ముఖ్యమైనది. ప్రజల సమస్యల కోసం క్షేత్రస్థాయిలో తిరిగి సమాచారం సేకరించే జర్నలిస్టుకు ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. సమయం, ప్రయాణం, ఒత్తిళ్లు, విమర్శలు, కొన్నిసార్లు నిరుత్సాహపరిచే పరిస్థితులు ఎదురైనా ప్రజా ప్రయోజనాన్ని ముందుంచి ముందుకు సాగడం జర్నలిస్టు వృత్తి నిబద్ధతకు నిదర్శనం. వార్త వెనుక ఉన్న వాస్తవాన్ని తెలుసుకునేందుకు చేసే కృషి, ప్రజలతో మాట్లాడటం, అధికారులను ప్రశ్నించడం, ఆధారాలను పరిశీలించడం వంటి ప్రతి దశలోనూ బాధ్యతాయుతమైన వైఖరి అవసరం. సమాజంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం ద్వారా ప్రోత్సాహం కల్పించడమే కాకుండా, తప్పులు జరిగినప్పుడు వాటిని నిర్మొహమాటంగా ప్రశ్నించడం ద్వారా వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచడం జర్నలిస్టు ప్రత్యేకత. ప్రజల నమ్మకాన్ని సంపాదించిన జర్నలిస్టు ఒక వ్యక్తిగా కాకుండా ఒక విశ్వసనీయ స్వరంగా మారుతాడు. అతని కలం ద్వారా వచ్చిన ప్రతి వార్త ప్రజల్లో చర్చకు దారితీస్తుంది. ఆ చర్చ ద్వారా మార్పు మొదలవుతుంది. అక్షరానికి ఉన్న శక్తిని ప్రజల కోసం వినియోగించే వ్యక్తే నిజమైన జర్నలిస్టు. ప్రజల కష్టాలను తన వార్తగా, ప్రజా సమస్యలను తన బాధ్యతగా, సమాజ అభివృద్ధిని తన లక్ష్యంగా భావించి పనిచేసే జర్నలిస్టు ఎప్పటికీ ప్రత్యేక గుర్తింపును పొందుతాడు. నిజాన్ని నిర్భయంగా చెప్పే కలం.. ప్రజల పక్షాన నిలిచే గొంతుక.. పాలనను ప్రశ్నించే ధైర్యం.. సమాజ మార్పును కోరుకునే ఆలోచన కలిసినప్పుడే జర్నలిజం సార్థకమవుతుంది. అందుకే జర్నలిస్టు కేవలం వార్తలు రాసేవాడు కాదు.. ప్రజాస్వామ్యానికి కాపలాదారు, ప్రజల ఆశలకు ప్రతినిధి, సమాజ మార్పుకు అక్షర వారధి.




# సమ్మె సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదు

**టీజీఎస్ ఆర్టీసీ పూర్తిగా సందిగ్ధంలో ఉంది**

**కార్మికుల మేల్కొనాలి**

**టిఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచా ర కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి**

**ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆదిలాబాద్ రీజనల్ జనరల్ బాడీ స మావేశం**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెం బర్ 2, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు సమస్యలు పరి ష్కరించాలని ముక్తకంఠంతో సమ్మెకు సిద్ధం కాగా వణికిన ప్రభుత్వ యంత్రాంగం సమ స్యలు పరిష్కరించేందుకు ముందుకు వచ్చి సమ్మెను విరమింప జేసి ఆర్టీసీ కార్మి కులకు మోసం చేసిందని ఇ ప్పటి వరకు ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేక పోయిందని, ప్రస్తుతం ఆర్టీసీ పూర్తిగా సందిగ్ధంలో ఉంద ని, కార్మికులు మేల్కొని మ ళ్లీ సమస్యల సాధన కోసం ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచా ర కార్యదర్శి పి. రవీందర్ అన్నారు. బుధవారం ఆదిలా బాద్ రీజనల్ జనరల్ బాడీ సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో యస్.భీమ్ రావ్ అధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అ తిథిగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి హాజ రయ్యారు. ఈ సమావే శాని కి రీజియన్ లోని వివిధ డిపోల నుంచి కార్మికులు హాజ రయ్యారు. ఈ సమావే శా న్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ఈరోజు సందిగ్ధ సమయం లో ఉన్నదని గత లో చేసిన సమ్మె సందర్భంగాప్రభుత్వం ఇచ్చిన 32 హామీలు ఇప్ప టికీ అమలు కానీ పరిస్థితి ఉన్నదన్నారు. ఆర్టీసీ కార్మి కులను ప్రభుత్వంలో విలి నంపై హామీ ఇచ్చిన ఇప్పటి కీ ఒక్క అడుగు కూడాముం దడుగు పడని పరిస్థితి ఉన్నదని, ఆర్టీసీలోని ప్రతి డి పోలో కార్మికులపై వేధింపు లు, కిలోమీటర్ల పెంపు, కే ఎం పిల్, ఈ పి కే వేధింపులు ఇలా అధికారులు ఇష్ట మైన రీతిలో వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు అంతేకాకుండా యూనియన్ల గుర్తింపు గురించి ముఖ్య మంత్రి ఎండి క్రిందిస్తాయి అధికారులకు స్పష్టమైన ఆ దేశాలు జారీ చేసినప్పటికీ డిపోలలో యూనియన్లను గుర్తించకుండా వారి ఇష్టారీ తిన వ్యవహరిస్తున్నారని అ న్నారు. ఆర్టీసీలో విద్యుత్ బస్సుల గురించి ప్రైవేట్ వా రికి ఇవ్వడాన్ని ఈ సంద ర్భంగా తీవ్రంగా ఖండిస్తూ ఆ బస్సులను ఆర్టీసీకే ఇ వ్వాలని, ఆర్టీసీ ద్వారా నడ పాలని, ఆర్టీసీని విస్తరించా లని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఆస్తులపై ప్రభుత్వం వివిధ కార్యక్రమా లకు వినియోగించడాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా వ్యతి రేకిస్తూ ఆర్టీసీ ఆస్తులు ఇంకా విభజన కానీ పరిస్థితు ల్లో ఈ విధంగా వ్యవహారిం చడం సరైంది కాదని దీన్ని పునః పరిశీలించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశా రు. ఆర్టీసీ ఆస్తులపై రాష్ట్రం లోని ప్రతి డిపోలో ప్రజలు, వివిధ ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించి ఈ ఆస్తుల పై ఒక స్పష్టమైన విధానాన్ని కొనసాగించడానికి సమావే శంలో నిర్ణయం తీసుకుం టుందన్నారు. ఆర్టీసీలో ఎ న్నికల వాతావరణ మొద లైందని, ఈ ఎన్నికల్లో ఒక స్పష్టమైన పోరాటపటిమ కలిగిన, కార్మికుల సమస్య లపై, సంస్థలో వివిధ సమ స్యలపై నిర్దిష్టమైన ఏజెండా కలిగిన ఎస్డబ్ల్యుఎఫ్ నే గెలి పించి సరైన నిర్ణయంతో ప్ర భుత్వంలో విలీనం చేసుకో వడానికి అవకాశం కల్పిం చాలని, భారీ మెజార్టీతో గె లిపించాలని ఈ సందర్భం గా కోరారు. ఇందులో ఆది లాబాద్ రీజియన్ సెక్రెటరీ మిట్టపల్లి భీమరావు, డిపో సెక్రెటరీ, అధ్యక్షులు అంశ న్న, అశోక్, నారాయణ, దే విదాస్, వెంకటేష్ , రమేష్, శ్రీనివాస్, వనిత, అనిల్ కు మార్ తదితరులు పాల్గొ న్నారు.



# రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 2 ,( ప్రజాజ్యోతి ).** రాబోయే గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని, ప్రజలు ఎలాంటి సైబర్ మోసాల కు గురికాకుండా సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆవిష్కరించారు. గణేష్ ఉత్సవాల సమయంలో ప్రజలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరే అవకాశం ఉన్నందున, అదే సమయంలో సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఓటీపీలు, ఏటీఎం/బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద యాప్‌లు, నకిలీ వెబ్‌సైట్లను ఉపయోగించవద్దని తెలిపారు. సైబర్ నేరాల నివారణలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో, గణేష్ మండపాల వద్ద, కళాశాలలు మరియు విద్యాసంస్థల్లో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు మరియు యువతకు సైబర్ నేరాలపై జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాల నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చే విరాళాల అభ్యర్థనలు, నకిలీ క్యూఆర్ కోడ్‌లు, ఫేక్ అకౌంట్లు, అనుమానాస్పద లింకులు, ఆన్‌లైన్ ఆఫర్లు వంటి వాటి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. "అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ -- ఆలోచించి క్లిక్ చేయండి, సురక్షితంగా ఉండండి" అనే సందేశాన్ని గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, తో పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ సైబర్ క్రైమ్ ఎస్ఐ ముత్యం, ఎస్ఐ శ్రావణి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉట్నూర్ కోటలో గుప్తనిధుల కోసం తవ్వకాలకు యత్నం



**నలుగురు అరెస్ట్**

**4 సెల్‌ఫోన్లు, ఆయుర్వేద మందులు/వస్తువులు, కారు స్వాధీనం ఉట్నూర్ ఎస్ హెచ్ ఓ జి. వి జయ్**

**ఉట్నూర్, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి )** ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పురాతన కోట లో గుప్త నిధుల కోసం త వ్వకా లు జరిపి, వాటికి సంబంధించిన వీడియోలను చూ పిస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నించిన న లుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఉట్నూర్ ఎస్ హె చ్ ఓ గుంపుల విజయ్ తెలి పారు.

**వివరాలు ఇలా ఉన్నాయి**

సోమవారం ఉట్నూర్ మండలం కొత్తగూడ చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జన్నారం వైపు నుంచి ఉట్నూర్ వైపు వస్తున్న మహీంద్రా శఖుం 500 వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. అనుమానాస్పదంగా ఉన్న వారిని, వారి సెల్‌ఫోన్లను పరిశీ లించగా భూమిని తవ్వుతున్న వీడియోలు గుర్తించడంతో పోలీసులు విచారించారు. విచారణలో వారు గత కొంతకాలంగా గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపేందు కు ప్రయత్నిస్తున్నట్లు వెల్ల డించారు. ఉట్నూర్ కోటలో గుప్త నిధులు ఉన్నాయని న మ్మించి, తవ్వకాలకు సం బంధించిన వీడియోలను చూపిస్తూ కొంతమంది వ్య క్తులను మోసం చేసి వారి నుంచి డబ్బులు పొందాలనే ఉద్దేశంతో ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. తమ వద్ద ఉన్న ఆయుర్వేద మందులు/వస్తువులను వివిధ ఆరోగ్య సమస్యలకు ఉ పయోగ పడతాయని నమ్మించి డబ్బులు తీసుకునేందుకు ప్రయత్నించినట్లు పోలీ సులు గుర్తించారు.

**నిందితులు**

ఎ1 కెమెర కిషన్ (50)--ముత్యంపల్లి, కాసిపేట మండలం, మంచిర్యాల జిల్లా,ఎ2 దుర్గం లింగయ్య (53)-- కొ త్త వారిపేట, కాసిపేట మండలం, మంచిర్యాల జిల్లా, ఎ3 దుర్గం ప్రవీణ్ (27)-- కొత్తవారిపేట, కాసిపేట మండలం, మంచిర్యాల జిల్లా, ఎ4 దాసరి యసుబాబు (58)-- సిద్ధిపేట జిల్లా.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు**

4 సెల్‌ఫోన్లు,ఆయుర్వేద మందులు/వస్తువులు,ఒక మహీంద్రా శఖుం 500 కారు. నిందితులను అదుపులోకి తీసుకుని స్వాధీనం చేసుకున్న వస్తువులతో సహా ఉ ట్నూర్ పోలీస్ స్టేషన్‌కు త రలించి, కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. గుప్త నిధులు ఉన్నాయంటూ నమ్మించి ప్రజలను మోసం చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి మోసపూరిత ప్రచారాలను నమ్మవద్దని పో లీసులు సూచించారు.

## భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి

**ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 2 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ ఓర్పుగా విని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, సమస్యలపై చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు.

**కుటుంబ సమస్యల పరిష్కారానికి కౌన్సిలింగ్**

గ్రీవెన్స్ డేకు వచ్చిన కొన్ని కుటుంబ వివాదాలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహన కల్పించడం ద్వారా కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించడం పట్ల బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష**

గత గ్రీవెన్స్ డేల్లో అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎస్పీ సమీక్షించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, వాటిని వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమం ఉపయోగకరంగా నిలుస్తోందని తెలిపారు.

## శిశుగృహంలోని ఇద్దరు కవల ల దత్తత ప్రక్రియ పూర్తి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)** నిబంధనల ప్రకారం దరఖాస్తుచేసుకున్న దంపతులకు పారదర్శక విధానంలో చిన్నారులను దత్తత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బు ధవారం స్థానిక విద్యానగర్ లోని జిల్లా శిశుగృహం సంర క్షణలో ఉన్న 4 ఏళ్ల కవల పి ల్లలను కలెక్టర్ తన చేతుల మీదుగా తమిళనాడు రాష్ట్రం, కోయంబత్తూరుకు చెందిన ఎస్. సెంథిల్ కుమార్–విజయలక్ష్మి దంపతులకు చట్టబద్ధంగా అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (సి ఎఆర్) పోర్టల్ ద్వారా ఎస్. సెంథిల్ కుమార్, శబరీష వి జయలక్ష్మి దంపతులు దత్త త కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. దరఖాస్తు పరిశీలన, ప్రభుత్వ విధివిధానాల ప్రకారం అన్ని అర్హతలు, నిబంధనలు సంతృప్తికరం గా పూర్తి కావడంతో చిన్నారులను స్వయంగా ఆ దంపతుల చేతులకు అందజేసినట్లు వివరించారు. దత్తత తీసుకున్న పిల్లలను ప్రేమతో, బాధ్యతా యుతంగా పెంచి ఉత్తమ భ విష్యత్తును అందించాలని దంపతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్, శిశుగృహ మేనేజర్ విజయలక్ష్మి, లీగల్ అధికారి రమేష్, సోషల్ వర్కర్, ఆయాలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు స్వనిధితో ఆర్థిక చేయూత

**జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 2 , (ప్రజాజ్యోతి ).** కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు వీధి వ్యాపారులను ఆర్థికంగా బలోపేతం చేసి, వారికి చేయూత అందించే లక్ష్యంతో సెప్టెంబర్ 1 నుండి 30, 2026 వరకు దేశవ్యాప్తంగా ప్రత్యేక స్వనిధి ప్రచారం, లోక్ కళ్యాణ్ మేళా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పురపాలక సంఘ పరిధులలోనూ, వివిధ బ్యాంక్ శాఖలలోనూ అర్హులైన వీధి వ్యాపారులకు బ్యాంక్ రుణాలు అందించడమే ధ్యేయంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ విస్తృత ప్రచారంలో భాగంగా బుధవారం నిర్మల్ పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) శాఖలో ప్రత్యేక రుణ స్వీకరణ అవగాహన క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ, వీధి వ్యాపారులు తమ దైనందిన వ్యాపారాలను మరింత విస్తరించుకోవడానికి అలాగే ఆర్థిక స్వావలంబన సాధించడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ స్వనిధి పథకం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అర్హత కలిగిన వ్యాపారి ఈ మేళాను



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వీధి వ్యాపారుల నుండి స్వనిధి రుణాల కోసం దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, వీలైనంత వేగంగా రుణాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని బ్యాంకు ప్రతినిధులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (టిఎంసి) సావిత్రి, ఆర్పి శివకుమార్, బ్యాంకు మేనేజర్ జోషి, బ్యాంక్ సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో వీధి వ్యాపారులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ హామీల బాకీ కార్డులతో బీఆర్ఎస్ నిరసన





**420 హామీల ఫ్లెక్సీ ప్రదర్శన**

**1000 రోజుల పాలన పాలన పూర్తిగా మోసం**

**బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్**

**ఖానాపూర్సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి )** గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఇచ్చిన పిలుపులో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి తెలంగాణ తల్లి చౌక్ వరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను గుర్తు చేసే విధంగా భారీ ఫ్లెక్సీలు ప్రదర్శించి ర్యాలీని నిర్వహించారు. తెలంగాణ తల్లి చౌక్ వద్ద కాంగ్రెస్ హామీల బాకీ కార్డులతో ప్రదర్శన కూడా చేపట్టారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నేతలు ఏ రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్కలు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటలను ఆడియో రూపకంగా ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా హామీలను




నెరవేర్చడం లేదని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణలో తిరిగి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాథోడ్ రాము నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షోయబ్, పట్టణ అధ్యక్షులు గౌరీకర్ రాజు తోపాటు నియోజక వర్గంలోని అన్ని మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నిర్మల్ ఆస్పత్రులు చికిత్స పొందుతున్న రోగుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి )**నిర్మల్ జిల్లా కేంద్రంలోని రమేష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి ఆసుపత్రుల్లో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్న ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బాధితులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం పరామర్శించారు.ఖానాపూర్ మండలం సుర్జాపూర్ గ్రామానికి చెందిన జంగిలి సత్తయ్యతో పాటు సోమర్పేట్ గ్రామానికి చెందిన బిక్కు నాయక్ కుమారుడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వారిని స్వయంగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్యులతో మాట్లాడి బాధితులకు అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులను ఎమ్మెల్యే కోరారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు జంగిల్ శంకర్ గౌరె గంగాధర్ మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజురా సత్యం అంకం రాజేందర్ దొనికె దయానంద్ జన్నారం శంకర్ తదితరులు పాల్గొన్నారు

## క్షయ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)** ప్రజల భాగ స్వామ్యంతోనే క్షయ (టీబీ) రహిత సమాజ నిర్మాణం సాధ్యమవు తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పే ర్కొన్నారు. బుధవారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేర కు 'ప్రతి ఒక్కరిపై దృష్టి.. టీ బీ రహిత తెలంగాణకై కృషి' నినాదంతో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యాధి ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు మానసిక, పోషకాహార భరోసా కల్పించడంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు ముం దుకు రావాలని కోరారు. లక్ష ణాలను నిర్లక్ష్యం చేయొద్ద నీ, కేవలం దగ్గు మాత్రమే కాకుండా తెమడలో రక్తం ప డటం, తరచూ జ్వరం, ఛా తీ నొప్పి, నీరసం, బరువు తగ్గడం, రాత్రి వేళల్లో చెమ టలు పట్టడం, శరీరంలో వాపులు/గుల్లలు రావడం టీబీ లక్షణాలేనని స్పష్టం చేశారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ఆశా కార్యకర్తలను సంప్రదించి ఉచిత పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. వి వరాలు, సలహాల కోసం 'ని -క్షయ్' టోల్‌ఫ్రీ నంబరు 18 00-11-6666 ను సంప్రదిం చవచ్చని తెలిపారు.ఈ స మావేశంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎం హెచ్ వో డా.సాధన, జిల్లా క్షయ నియంత్రణ అధికారి సుమ లత, డీఆర్‌డీవో రవీందర్ రాథోడ్, జడ్పీ సీఈవో రవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మ నోహర్, ఇతర అధికారులు, సిబ్బంది, వైద్యులు, తదిత రులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్‌కు సులువైన రాకపోకలు.. రింగురోడ్డు, కెనాల్ పై వంతెన నిర్మాణానికి చర్యలు

**20 కోట్ల నిధులు మంజూరు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ సెప్టెంబర్ 2( ప్రజా జ్యోతి)** రానున్న గోదావరి పుష్కరాల్లో పవిత్ర ఉత్తర్వాహిని గోదావరి నది వరకు వంతెన నిర్మాణానికి 20 కోట్లతో కృషి చేస్తామని ఎమ్మెల్యేబొజ్జు పటేల్ అన్నారు ఖానాపూర్ పట్టణం నుంచి గోదావరి రెండో పుష్కర ఘాట్ వరకు రింగురోడ్డు నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి పనులు చేపడతామని ప్రకటించారు రింగురోడ్డు నిర్మాణంలో భాగంగా బస్టాండ్ సమీపంలోని జనావాసాల మధ్య ఉన్న సదర్‌మట్ కాల్వపై వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులను పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి తీసుకురానున్న రూ. 20 కోట్ల నిధుల్లో నుంచి కేటాయిస్తామని చెప్పారు.బుధవారం మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రతిపాదిత రింగురోడ్డు, వంతెన నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రజల అవసరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.రింగురోడ్డు, సదర్‌మట్ కాల్వపై వంతెన నిర్మాణంతో పట్టణ ప్రజలతో పాటు గోదావరి రెండో పుష్కర ఘాట్‌కు వెళ్లే భక్తులకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నిర్మాణ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, అంచనాలను సిద్ధం



చేసి ప్రభుత్వానికి వెంటనే పంపించాలని అధికారులను ఆదేశించారు.ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రసత్యం దొనికెని దయానంద ఖానాపూర్ మండలం పట్టణ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ గొర్రె గంగాధర్ నేత శ్యామ్ కౌన్సిలర్లు గుమ్ముల ఆనంద్ కుమార్ బొప్పారావు సత్యవతి జన్నారం శంకర్ మధిర సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి



## జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి )** జిల్లాలో పారదర్శకమైన, త ప్పులులేని ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ స హకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి ఏషా కోరారు. బుధ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సవ రణ కార్యక్రమం (సార్)పై ఆ యన సమీక్ష నిర్వహించి ది శానిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ఆదిలాబాద్, బోథ్ ని యోజకవర్గాల్లో ముసాయి దా జాబితా ప్రచురణ అనం తరం నో-మ్యాపింగ్, వ్య త్యాసాలు ఉన్న సందర్భా ల్లో నోటీసులు జారీ చేసి ఈ ఆర్‌వోలు, ఏఈఆర్‌వోల ఆ ధ్వర్యంలో క్షేత్రస్థాయి విచా రణ చేపడుతున్నట్లు తెలి పారు. ఈ విచారణకు ఓట రే స్వయంగా హాజరు కావా ల్సిన తప్పనిసరి నిబంధన లేదని, వారు రాలేని పరిస్థి తుల్లో కుటుంబ సభ్యులు లేదా బంధువులు సైతం హా జరు కావచ్చని స్పష్టం చేశా రు. విచారణకు వచ్చేవారు కుల, జనన ధ్రువీకరణ, పా స్‌పోర్టు, శాశ్వత నివాస ప త్రం, మెట్రిక్యులేషన్, అటవీ హక్కుల పత్రం లేదా ప్రభు త్వ ఇళ్ల పట్టాలు లాంటి గు ర్తింపు పత్రాల్లో ఏదైనా ఒక దాని ఒరిజినల్ సర్టిఫికెట్‌తో పాటు ఒక సెట్ జిరాక్స్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిర్దేశిత తే దీల్లో విచారణకు హాజరు కా లేకపోయిన వారికి తదుపరి ఏడు రోజుల వ్యవధిలో వి చారణకు హాజరయ్యే వెసు లుబాటు కల్పించినట్లు వెల్ల డించారు. అలాగే, 2026 అ క్టోబరు 1 నాటికి అర్హత సా ధించేవారు, జాబితాలో పే ర్లు లేనివారు లేదా తప్పుల సవరణ కోరే వారి కోసం సె ప్టెంబరు 5, 6, 12, 13 తేదీ ల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ప్రత్యేక శిబి రాలు నిర్వహిస్తారని తెలి పారు. కొత్తగా పేరు నమోదుకు ఫారం-6, మార్పులు- చేర్పులు లేదా అభ్యంతరా లకు ఫారం-8తో పాటు డిక్ల రేషన్ ఫారమ్‌లను పూర్తి చే సి ఆయా పోలింగ్ కేంద్రాల్లో ని బీఎల్‌వోలకు అందజే యాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో జగదీ శ్వర్ రావు, ఎన్నికల విభా గం పర్యవేక్షకురాలు నలం దప్రియ, తహశీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం

ఎస్సై శ్రావణి



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో గల పొట్టపేల్లి (బి) గ్రామానికి చెందిన నరేష్ అను అతను గత 24.7. 2026 నాడు మద్యం సేవించి వాహనం నడపడం వలన పట్టు బడడం తో అతని పైన లక్ష్మణ చాంద ఎస్ ఐ శ్రావణి బుధవారం రోజున కేసు నమోదు చేసినారు అతనికి ఈరోజు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నిర్మల్ నిఖిత జడ్జ్ గారు 10,000 రూపాయల ఫైన్ విధించారు. ఆమె చట్టపరమైన నిబంధనలను తెలిపారు. వాటిలో మద్యం సేవించి వాహనం నడపడం వలన మీ ప్రాణాలకు ఇతరుల ప్రాణాలకు ప్రమాదం. నాకేం అవదు అనే అతి విశ్వాసం ప్రమాదకరం.డ్రంక్ అండ్ డ్రైవ్ నేరం జైలు శిక్ష జరిమానా తప్పదు.సురక్షితంగా ప్రయా ణించండి బాధ్యతగా ప్రవర్తించండి.మద్యం తాగి ఎవరైనా వాహనాలు నడిపితే వారి పైన కేసు నమోదు చేస్తామని లక్ష్మణ చాంద ఎస్సై శ్రావణి హెచ్చరించారు.

## ప్రతిపక్ష నేత కేసీఆర్ వెంటనే రాజీనామా

**-బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్.**



**సోనాల, సెప్టెంబర్ 02 ( ప్రజాజ్యోతి ):** ప్రజాధనాన్ని వెయ్యి రోజులుగా అనుభవిస్తు ప్రజల కోసం పనిచేయని పంది కొక్కుల రాష్ట్ర ప్రభుత్వం గత వెయ్యి రోజుల్లో చేసిన వ్యయం రూ "21 కోట్లు అక్షరాల ఇరవై ఒక్క కోట్లు ఫార్మ్ హౌసులో కూసుండీ మెక్కిన కెసిఆర్ వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్తూ రాజీనామా చేయాలని గుడాల అనీష్ కుమార్ డిమాండ్ చేశారు.ప్రతిపక్ష నేతగా ఆయన తెలంగాణ ప్రజల కోసం 1000 రోజుల్లో గోరంత కూడా చేయకుండా,ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ మరియు హైదరాబాద్ లోని నంది నగర్ లోని ఆయన సొంత ఇంటికి ప్రయాణించడానికి నిత్యం పహారా మరియు సిబ్బంది తో కలిపి 57 మంది పని చేస్తున్నారని, వీటన్నిటికీ కలిపి గత 1000 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన వ్యయం రూ "21 కోట్లు. ప్రతిపక్ష నేతగా ఇప్పటివరకు కెసిఆర్ అసెంబ్లీ లో ఒక్కరోజు కూడా పూర్తిగా సభకు హాజరైంది లేదని, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఇప్పటివరకు అసెంబ్లీ లో గొంతెత్తింది లేదని, కానీ పంది కొక్కుల అన్ని సౌకర్యాలు మాత్రం అనుభవిస్తున్నారని అన్నారు. ఫార్మ్ హౌస్ దాటని కేసీఆర్ ప్రతి పక్ష నేతగా మాత్రం అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నారని కాబట్టి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఆదిలాబాద్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘణంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**పొన్నారి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**-- రిమ్స్‌లో అన్నదానం, కేక్ కటింగ్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)** జనసేన పార్టీ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.జనసేన పార్టీ ఆదిలాబాద్ జిల్లా నాయకులు పడాల రవిందర్ పటేల్, అల్వాల్ సంతోష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమా ల్లో జనసేన నాయకులు, కా ర్యకర్తలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు**

జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్‌లోని ప్రసిద్ధ పొ న్నారి హనుమాన్ మందిరంలో పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆయనకు ఆయురారోగ్యాలు,సు ఖసంతోషాలు, సంపూర్ణ విజయాలు కలగాలని పవన సుత హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో ప్రార్థించారు.

**రిమ్స్‌లో అన్నదానం -- సేవా స్ఫూర్తితో జన్మదిన వే డుకలు**

అనంతరం జనసేన పార్టీ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో రిమ్స్ ఆదిలాబాద్‌లో ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పేదలు, రోగులు, వారి సహాయకులకు అన్నదానం, కేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మా ట్లాడుతూ, "పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని కేవలం వేడుకలకు పరిమితం చేయకుండా, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల తో నిర్వహించడం మా బాధ్యతగా భావిస్తున్నాం" అని తెలిపారు. పవన్ కళ్యాణ్ ప్రజాసేవ, దేశభక్తి, సామాజిక బాధ్యత స్ఫూర్తితో జనసేన పార్టీ ఆ దిలాబాద్ శ్రేణులు ప్రజల కో సం నిరంతరం సేవా కార్యక్ర మాలు కొనసాగిస్తాయని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆయురా రోగ్యాలతో మరింత కాలం ప్రజాసేవ చేయాలని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే శక్తిని భగ వంతుడు ప్రసాదించాలని జనసేన శ్రేణులు ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో రామ్, అశోక్, తిరుపతి, తేజ, వంశీ, శుభం, రవి, నరేష్, రాకేష్, శ్రీకాంత్, శశికాంత్, కిరణ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో జనసేన నా యకులు, కార్యకర్తలు, జన సైనికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై జిల్లాలో విజయోత్సవ ర్యాలీలు



**3న మండల 5న జిల్లా కేంద్రంలో విజయవంతం చేయాలి**

**ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులుబొజ్జు పటేల్**

**ఖానాపూర్ సెప్టెంబర్ 2( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలల్లోని సంక్షేమ పథకాలలో ప్రజల్లోకి తీసుకెళ్లి విజయోత్సవం ర్యాలీలు నిర్వహించాలని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించడం పత్రిక విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 3వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో విజయోత్సవ కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని, అలాగే సెప్టెంబర్ 5వ తేదీన నిర్మల్ జిల్లా కేంద్రంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వెయ్యి రోజుల్లో ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, రైతు భరోసా వంటి మరెన్నో పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ సంక్షేమ పథకాలపై గ్రామపంచాయతీ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.అదేవిధంగా ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఎమ్మెల్యే అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ మేరకు అమలు చేసిందో కూడా ప్రజలకు వివరించాలని సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరేలా ప్రచారం నిర్వహించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 3, 5 తేదీల్లో నిర్వహించే విజయోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నాయకులు కూచాడా శ్రీహరిరావు ఎంబటి రాజేశ్వర్ నిర్మల్ జిల్లా లైబ్రరీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**బోత్ సీఐ డి. గురుస్వామి**



**సోనాల సెప్టెంబర్ 02( ప్రజాజ్యోతి ):** బోత్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోనాల మండలంలోని గొల్లాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ క్షేత్రంలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు బోత్ ఎస్ఐ వి. పురుషోత్తం, పోలీస్ సిబ్బంది మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి గొల్లాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో అర్థం లచ్చు (35), భీమ్‌రావు, గొల్లాపూర్ గ్రామం, సోనాల మండలం అనే వ్యక్తి వ్యవసాయ క్షేత్రంలో పత్తి పంట మధ్యలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించారు. వ్యవసాయ శాఖ ఏ ఈఓ పరిశీలించి అవి గంజాయి మొక్కలేనని నిర్ధారించారు. మొ త్తం 5 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.50,000/-గా అంచనా వేశారు. నిందితుడు తక్కు వ సమయంలో సులభంగా డబ్బు సంపాదించా లనే ఉద్దేశంతో గంజాయి సాగుచేసి విక్రయించేందుకు ప్రయత్నించినట్లు పోలీ సుల విచారణలో వెల్లడైంది.నిందితుడిపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం బోథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.బోత్ సీఐ డి. గురుస్వామి మాట్లా డుతూ.. జిల్లాలో గంజాయి సాగు, అక్రమ రవాణా మరియు విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల సాగుకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**సోనాల, సెప్టెంబర్ 02 ( ప్రజాజ్యోతి ):** 14 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జేఎస్టీ సెక్రటరీ గోండ్ల భోజరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన దాదాపు 14 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నది ఈ ఫీజులు చెల్లించలేని దుస్థితి కారణంగా ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు కళాశాలలో తమ చదువులను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బకాయిలు ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలిగి మధ్యలోనే ఆగిపోతున్నాయి కాబట్టి ఈ ప్రభావం ఒక కోటి కుటుంబాలపై పడిందని, ఇంతటి దుర్భర పరిస్థితిని బీసీ ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులు ఎదుర్కొంటున్నారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబ ర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు ఎటు వంటి ఆటంకం కలగకుండా తమ విద్యను కొనసాగించేలా చర్య లు తీసుకోవాలని కోరుతూ, అర్జెంటుగా ప్రభుత్వం కళాశాలలో చెల్లించే ఫీజులతో నిమిత్తం లేకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీ యజమాన్యం ఆపకుండా వెంటనే ఇచ్చేలా జీవో నీ విడుదల చెయ్యాలని ప్రభుత్వానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు తుడసం భీమ్రావు, మారుతి, కొండమడుగు గణేష్, ఆత్రం ధర్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో పాత ఎల్లాపూర్ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి బేష్

ఉచిత అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ సెప్టెంబర్ 2( ప్రజా జ్యోతి ) ప్రజా ప్రతినిధిగా ఖానాపూర్ మండలంలోని పాట్టేల్లాపూర్ సర్పంచ్ ఇవన్ని మహేశ్వర్ రెడ్డి సేవలు బేష్ అని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు ఎడమ బొజ్జు పటేల్ అన్నారు బుధవారం పాత ఎల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజా నువ్వు ఎన్నుకున్న విశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వ సంక్షేమా పతకలతో పాటు స్వచ్ఛందంగా సొంత డబ్బులు ఖర్చు చేసి సేవల అందించడం ఆదర్శనీయమని అన్నారు ఇప్పటికే ఈ గ్రామపంచాయతీలో విద్య పరంగా విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కార్మికులకు బీమా సౌకర్యం ఉచిత వైద్య క్యాంపు లాంటి కార్యక్రమాలు ప్రజలకు మేలు చేసేవిగా ఉన్నాయని ప్రశాంతను ఆదర్శంగా తీసుకొని పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలకు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ గౌరిగంగదర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోటసత్యం కేశవ్ చైర్మన్ సత్యం రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజురా సత్యం అంకం రాజేందర్ జన్నారం శంకర్ నేత శ్యామ్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం.. ఘన నివాళులు

### పేదల సంక్షేమమే వైఎస్సార్ లక్ష్యం

### అజ్మీరా శ్యామ్‌నాయక్



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్‌నాయక్ ఆయనకు ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ప్రజాసేవను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శ్యామ్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతికి వైఎస్సార్ చేసిన కృషి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన తీసుకున్న నిర్ణయాలు సమాజంపై చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ మంగ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైరాగడ్ మారుతి పటేల్, ఆసిఫాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాపర్తి మురళి, వాంకిడి ఉపసర్పంచ్ దీపక్, బంబర సర్పంచ్ కృష్ణ, వాంకిడి మండల ఉపాధ్యక్షుడు పెంటు,వాంకిడి టౌన్ అధ్యక్షులు కాంలేష్( బంటి )కాంగ్రెస్ నాయకులు మారుతి, గణేష్, కిషన్, పాషా, వికారం, నవీన్, బాలు తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీపై కేసు నమోదు కక్షసాధింపు చర్య

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి )రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడం బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, దేశ ప్రజల సమస్యల పై పోరాడుతున్న రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక కేసులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను దేశ ప్రజలు ఎప్పటికీ మరచిపోరని అన్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు యువతను ఏకం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీపై ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడబోరని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని అన్నారు.తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, రాష్ట్ర అభివృద్ధిపై బీజేపీ ఎంపీలు దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడటం కంటే తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓ కార్యాలయంలో అధికారులకు మెమోరాండం సమర్పించారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసును తక్షణమే ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని మెమోరాండంలో కోరారు రాహుల్ గాంధీపై జరుగుతున్న రాజకీయ కుట్రలను ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీపై కేసుల విషయంలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థాయిల్లో ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని కొనసాగిస్తుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీ హరిరావు ఎంబటి రాజేశ్వర్ విట్టల్ రెడ్డి జిల్లా లైబ్రరీ చైర్మన్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపే లక్ష్యం



జిల్లా కలెక్టర్ రాజర్షి షా





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి ) విద్యార్థులకు బోధనతో పా టు వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు విభిన్న కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు 'మైసెల్ఫ్' కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో మై సెల్ఫ్ ప్రారం భోత్సవ కార్యక్రమానికి ఆ యన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఏ స్పైర్ ఫౌండేషన్ స్వ చ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ ఏంఓయూ కుదుర్చుకొని, సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వృత్తి నైపుణ్యాలను తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఈ మై సెల్ఫ్ కార్యక్రమాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలోని ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. బాల వికాస్ ఫౌండేషన్, కీ-స్టోన్ సంస్థల సహకారంతో పాఠశాలలకు అవసర మైన మౌలిక వసతులు, ఫర్నిచర్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. సాధారణంగా విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్ రంగాల వైపే మొగ్గు చూపుతారని, అయితే 'మై సెల్ఫ్' ప్రాజెక్ట్ ద్వారా సైబర్ సెక్యూరిటీ, ఫ్యాషన్ టెక్నాలజీ వంటి అనేక నూతన వృత్తి నిపుణ మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారి ఆసక్తులకు తగినట్లు ప్రోత్సహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని, ఉపా ధ్యాయులను 'మై సెల్ఫ్' మెంటర్లు గా తీర్చిదిద్దడానికి త్వరలో ప్రత్యేక ఓరియంటే షన్ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఉ పాధ్యాయులు సద్విని యోగం చేసుకుని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీ ర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి మాధవి, స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధులు లక్ష్మీరెడ్డి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా బీసీ, ఎస్సీ స్టడీ సర్కిళ్లు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెం బర్ 2, (ప్రజా జ్యోతి ) పోటీ పరీక్షలకు సిద్ధమవు తున్న నిరుద్యోగ యువతకు ప్రైవేట్ కోచింగ్ కేంద్రాలకు దీటుగా నాణ్యమైన శిక్షణ, మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన బీసీ, ఎస్సీ స్టడీ సర్కిళ్ల ఆధునీక రణపై సంబంధిత అధికారు లతో ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ప్రభుత్వ స్టడీ సర్కిళ్లలో చదువుకునే విద్యా ర్థులకు ఆధునిక సాంకేతిక సదుపాయాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురా వాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రతి తరగతి గదిలో డిజిటల్ బోర్డులు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఇన్వర్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం స్వచ్ఛ మైన తాగునీటి ప్లాంట్, సు దీర్ఘ సమయం చదువుకోవ డానికి అనుకూలంగా ఉండే రీడింగ్ కుర్చీలను వెంటనే సమకూర్చి పనులను వేగ వంతం చేయాలన్నారు. పో లీసు ఉద్యోగాల సాధనే లక్ష్యంగా ప్రిపేర్ అవుతున్న 200 మంది అభ్యర్థులకు ప్ర యోజనం చేకూరేలా రెండు నెలల పాటు ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన నివేదికను వెంటనే అందజేయాలని అధికారులను ఆదేశించారు. స్టడీ సర్కిల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, నిరుద్యోగులకు సరైన దిశా నిర్దేశం చేసేలా అధికారులు శ్ర మించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, జిల్లా బీసీ, ఎస్సీ సంక్షే మాభివృద్ధి అధికారిణి సునీ త కుమారిని, ఇతర అధికా రులు, స్టడీ సర్కిల్ డైరెక్టర్లు ప్రవీణ్, రమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 70 ఏళ్లలోపు సింగరేణి పెన్షనర్లకు రూ.30 లక్షల ప్రమాద బీమా కల్పించాలి





## యూనియన్ బ్యాంక్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ధర్నా

మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):యూనియన్ బ్యాంక్‌లో ఖాతాలు కలిగి ఉన్న 70 సంవత్సరాల లోపు సింగరేణి కోల్ మైన్స్ పెన్షనర్లకు రూ.30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం బెల్లంపల్లి యూనియన్ బ్యాంక్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. సంఘం నాయకులు, పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంతో యూనియన్ బ్యాంక్ చేసుకున్న ఒప్పందం మేరకు 2024 ఫిబ్రవరి 26 నుంచి యూనియన్ బ్యాంక్‌లో ఖాతాలు కలిగి ఉన్న కోల్ మైన్స్ పెన్షనర్లకు రూ.30 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. అయితే 70 సంవత్సరాల లోపు ఉన్న పెన్షనర్లకు బీమా సౌకర్యం కల్పించడంలో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల యూనియన్ బ్యాంక్ అధికారులు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. 2024లో కుదిరిన ఒప్పందం ప్రకారం 70 సంవత్సరాల లోపు ఉన్న అర్హులైన పెన్షనర్లందరికీ వెంటనే రూ.30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు చేయాలని కోరారు. బీమా సౌకర్యం కల్పించడంలో జాప్యం కొనసాగితే విశ్రాంత సింగరేణి ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులతో కలిసి యూనియన్ బ్యాంక్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్‌కు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఎన్. సదాశివ్, నాయకులు పేరాల రాయమల్లు, బింగి పోషం, బొట్ల కృష్ణస్వామి, భాషవోయిన పోతరాజు, దాసి సదానందం, అక్కల దుర్గయ్య, కె. తిరుపతి, జే. నాగేశ్వర్‌రావు, కె. గురుస్వామి, డి. రవీందర్, ఎం. కృష్ణమూర్తి, ఎం. వెంకటి, పెద్దపల్లి లక్ష్మయ్య, అచ్చ వెంకటేశం, బి. రాజనర్సు, దాసు సదానందం, ఎస్. సత్యనారాయణ, ఆర్.ఎం. సింగడే, డి. దేవయ్య, ఎం. లక్ష్మయ్య, మెరుగు నర్సింహస్వామి, గట్టు రాజయ్య, భ్రమం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పనితీరుకు జంబుల్దరి సమస్యే నిదర్శనమా ?

వార్తలొచ్చినా పరిష్కారం శూన్యం..

పంచాయతీ పాలనపై గ్రామస్తుల ఆగ్రహం



వాంకిడి సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి వాంకిడి మండలం జంబుల్దరి గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో నెలకొన్న సమస్య పంచాయతీ పాలన తీరుకు నిదర్శనంగా మారిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సమస్యపై ఇప్పటికే ప్రధాన పత్రికల్లో వార్తలు వచ్చినా పరిష్కారం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవు తోంది ప్రజా సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపని సర్పంచ్ తక్షణమే రాజీనామా చేయాలా? అంటూ గ్రామంలో చర్చ సాగుతోంది విద్యార్థుల భద్రతకు సంబంధించిన సమస్యపై ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు

## సర్పంచ్ పనితీరుకు జంబుల్దరి సమస్యే నిదర్శనమా ?

వార్తలొచ్చినా పరిష్కారం శూన్యం.. పంచాయతీ పాలనపై గ్రామస్తుల ఆగ్రహం

వాంకిడి సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి వాంకిడి మండలం జంబుల్దరి గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో నెలకొన్న సమస్య పంచాయతీ పాలన తీరుకు నిదర్శనంగా మారిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సమస్యపై ఇప్పటికే ప్రధాన పత్రికల్లో వార్తలు వచ్చినా పరిష్కారం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవు తోంది ప్రజా సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపని సర్పంచ్ తక్షణమే రాజీనామా చేయాలా ? అంటూ గ్రామంలో చర్చ సాగుతోంది విద్యార్థుల భద్రతకు సంబంధించిన సమస్యపై ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు

## సర్ అనామలీస్‌పై హియరింగ్

రాజంపేట పీఎస్ 227లో అజ్మీరా శ్యామ్‌కు నోటీసుపై విచారణ

ఆధారాలతో హాజరుకావాలి: గులాం జావిద్



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మండలంలోని రాజంపేట గ్రా మపంచాయతీ పరిధిలోని పీఎస్ నంబర్ 227లో కాంగ్రె స్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్‌కు జారీ చేసిన సర్ అనామలీస్ నోటీసుపై హియరింగ్ నిర్వహించారు. ఈ సందర్భం గా సంబంధిత డాక్యుమెంట్లను అధికారులకు సమర్పించారు. ఆర్ఐ శ్రీనివాస్, జిపిఓ వామన్, బిఎల్ఓ లు శ్రీలక్ష్మీ, శ్రీలత హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు నిజాం, శశి, పర్వీన్ పాల్గొ న్నారు.సర్ అనామలీస్ నోటీసులు అందుకున్న వారు సంబంధిత ఆధారాలతో హియరింగ్‌కు హాజరై అధికారులకు సహకరించాలని వార్డు సభ్యుల ఫోరం జిల్లా కన్వీనర్ గులాం జావిద్ కోరారు. వార్డు సభ్యులు తమ పరిధిలో సర్ మ్యాపింగ్, హియరింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు.

## శిరీషకు న్యాయం చేయాలి.. దుండగులను కఠినంగా శిక్షించాలి



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)** ఆదివాసీ యువతి ఊకే శిరీషపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డీవైఎఫ్ఐ, టీఏజీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతూ దహేగాం మండలంలో సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి నైతం దత్తాత్రేయ మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నా ప్రభుత్వాలు అరికట్టడంలో విఫలమవుతున్నాయని అన్నారు. శిరీషపై జరిగిన దారుణ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, నిందితులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు సాయి, టీఏజీఎస్ మండల సహాయ కార్యదర్శి సీడం శంకర్, కోశాధికారి నైతం మంజున్న, టేకం బాపు, కమల, తారాభాయ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గుట్టపై భక్తిశ్రద్ధలతో పవిత్రోత్సవాల రెండవ రోజు వేడుకలు





**దండేపల్లి సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి ):** దండేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో మూడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం రెండవ రోజు వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలు, వేదమంత్రోచ్చారణల నడుమ వైభవంగా సాగాయి.

ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేషంగా మూల మంత్ర హోమములు, భక్తుల శ్రేయస్సు, ఆలయ పవిత్రత కొరకు పవిత్రారోహణము (స్వామివారికి పవిత్ర మాలలు సమర్పించడం) కార్యక్రమాలను అర్చకులు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అనంతరం నిత్య పూర్ణాహుతి, హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ వేడుకల్లో యజ్ఞాచార్యులు అభిరామ చార్యులు అర్చకులు రఘు స్వామి, సంపత్ స్వామి , దేవస్థాన సిబ్బంది పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**నేడు ఉత్సవాల ముగింపు**

నేడు ఉత్సవాల ముగింపు సందర్భంగా మహా పూర్ణాహుతి, పవిత్ర అవరోహణము, స్నపన తిరుమంజనం, కుంభ ప్రోక్షణ, మహదాశీర్వచనము కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఇంటర్మీడియట్ విద్యలో ప్రమాణాలు మరింత మెరుగుకు సమష్టి కృషి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థా యికి చేర్చేందుకు అధ్యాపకులు సమష్టిగా బాధ్యతా యుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలు పునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ విద్యా శాఖ ఆధ్వర్యంలో డి. ఏ.ఎం.సి, డి.ఆర్.పిలు, క్ల స్టర్ కన్వీనర్లు, సభ్యులు, ప్ర భుత్వ జూనియర్ కలశాల ప్రిన్సిపాల్స్‌తో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మరింత మెరుగైన బోధన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రో గ్రామ్స్, ప్రీ-టెస్ట్, పోస్ట్-టెస్ట్ శిక్షణలను రెండు విడతలు గా విజయవంతంగా నిర్వ హించిందని వెల్లడించారు. విశేషంగా డిగ్రీ కళాశాలల ప్రొఫెసర్లను రిసోర్స్ పర్సన్లు గా పిలిపించి లెక్చరర్లకు ప్ర త్యేక శిక్షణ ఇప్పించడం జరి గిందని, దీనివల్ల బోధనా పద్ధతుల్లో సత్ఫలితాలు వస్తు న్నాయని వివరించారు. ఈ సమీక్షలో భాగంగా ఐ.ఎ ఫ్. పి ప్యానెల్ వినియోగంపై ప్ర త్యేకంగా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వజూ నియర్ కళాశాలల విద్యా ర్థులకు సైతం ఎంసెట్, నీట్ వంటి ప్రవేశ పరీక్షలకు రెసి డెన్షియల్ స్థాయిలో ప్రత్యేక కోచింగ్



అందేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సిలబస్ సకాలంలో పూర్తి కావడంతో పాటు, నెమ్మదిగా అభ్యసిం చే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతికళాశాలలో నూ విద్యార్థుల హాజరు శా తాన్ని నూటికి నూరు శాతం సాధించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అనంతరం ఇంటర్మీడి యట్ అధ్యాపకులకు ఓరియెంటేషన్ శిక్షణ అందించి న జిల్లా రిసోర్స్ పర్సన్ లకు ప్రశంస పత్రాలను అందజే శారు ఈ సమీక్షలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, డి. ఏ.ఎం. సి, డి.ఆర్.పిలు, క్లస్టర్ కన్వీనర్ సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కలశాల ప్రిన్సిపాల్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి




## గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సైబర్ జాగరూకత దివస్" కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని, ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు తెలియజేయకూడదని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, సోషల్ మీడియా ఖాతాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రానున్న వినాయక చవితి, గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఆన్‌లైన్ విరాళాల పేరుతో జరిగే మోసాలు, నకిలీ లింకులు, ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, డిజిటల్ చెల్లింపుల మోసాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రత్యేకంగా రూపొందించిన సైబర్ అవగాహన పోస్టర్లను ఈ కార్యక్రమంలో విడుదల చేశారు. ఉత్సవాల సమయంలో ఆన్‌లైన్ చెల్లింపులు చేసేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ధృవీకరించని వ్యక్తులు లేదా ఖాతాలకు డబ్బులు పంపవద్దని అధికారులు సూచించారు. ఈ అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఏసీపీ రంగారెడ్డి డిజిటల్ మోసాలు, పెట్టుబడి మోసాలు, ఆన్‌లైన్ మోసాలు తదితర సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. "అప్రమత్తతే సైబర్ నేరాలకు అడ్డుకట్ట" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటిస్తూ, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇతరులకు కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని డీసీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఎ. భాస్కర్, ఐపీఎస్, సీసీపీఎస్ ఏసీపీ రంగారెడ్డి, సైబర్ క్రైమ్ సీఐ శ్రీనివాస్, ఆర్ఈ సంపత్, ఎస్ఐ మధుసూదన్, సుమారు 300 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి భూగర్భ గనుల ప్రైవేటీకరణ వార్తలు పూర్తిగా అవాస్తవం

**భూగర్భ గనులను ప్రైవేటీకరించే ప్రతిపాదన ఏదీ లేదు**
**శాంతిఖని గనిపై ఈఓఐ ప్రక్రియ కూడా విరమించుకున్నాం**
**సింగరేణి యాజమాన్యం స్పష్టీకరణ**

**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి భూగర్భ బొగ్గు గనులను ప్రైవేటుపరం చేస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటీకరించేందుకు ప్రస్తుతం సంస్థ వద్ద ఎటువంటి ప్రతిపాదన పరిశీలనలో లేదని తెలిపింది. బాధ్యతాయుతమైన ప్రభుత్వ రంగ సంస్థగా, మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన సింగరేణి ప్రస్తుతం 21 భూగర్భ గనులు, 17 ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తోంది. తెలంగాణతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు బొగ్గును సరఫరా చేస్తూ దేశ ఇంధన భద్రతకు, పారిశ్రామిక అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్నట్లు యాజమాన్యం వెల్లడించింది.

**నష్టాల్లో ఉన్నా భూగర్భ గనుల కొనసాగింపు**

సింగరేణిలోని భూగర్భ గనులు ఆర్థికంగా నష్టాల్లో ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతంలో ఉపాధి కల్పన, ఉద్యోగ భద్రతను దృష్టిలో ఉంచుకుని నష్టాలను సాధ్యమైనంత మేర తగ్గిస్తూ వాటిని కొనసాగిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. భూగర్భ గనులను మూసివేయడం లేదా ప్రైవేటుపరం చేయడం కాకుండా, వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, నిర్వహణ వ్యయాలను తగ్గించడం ద్వారా సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది.

**శాంతిఖని గనిపై ఈఓఐ కేవలం పైలట్ అధ్యయనం కోసమే**

భారీ నష్టాల్లో కొనసాగుతున్న శాంతిఖని భూగర్భ గనిలో ఉత్పత్తి కార్యకలాపాలను ఎండీఓ (మైన్ డెవలపర్ అండ్ ఆపరేటర్) విధానంలో నిర్వహించడం ద్వారా ఉత్పత్తి వ్యయాలను తగ్గించగలమా, నష్టాలను నివారించగలమా అనే అంశాన్ని అధ్యయనం చేసేందుకు మాత్రమే పైలట్ ప్రాజెక్టుగా ఒక ప్రతిపాదనను రూపొందించినట్లు యాజమాన్యం వివరించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 2న ఈఓఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ప్రకటన జారీ చేసి ఆసక్తిగల సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించారు. తొలుత జనవరి 15 వరకు గడువు ఇవ్వగా ఏ సంస్థ కూడా ఆసక్తి వ్యక్తం చేయలేదు. అనంతరం గడువును జనవరి 22 వరకు పొడిగించగా ఒక సంస్థ మాత్రమే ముందుకొచ్చింది. అయితే తదుపరి దశలో ఆ సంస్థ కూడా ఈ ప్రక్రియలో కొనసాగేందుకు సంసిద్ధత వ్యక్తం చేయలేదు. ఈ ప్రతిపాదనకు తగిన స్పందన లభించకపోవడంతో ఆ ప్రక్రియను విరమించుకున్నట్లు సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. శాంతిఖని గనికి సంబంధించి జారీ చేసిన ఈఓఐని ఆధారంగా చేసుకుని సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటుపరం చేస్తోందని ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని యాజమాన్యం పేర్కొంది. శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐ ప్రక్రియను కూడా ఇప్పటికే విరమించుకున్నామని తెలిపింది.

**ఉపాధి పరిరక్షణే ప్రధాన లక్ష్యం**

భూగర్భ గనులను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, నష్టాలను తగ్గించడం, సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చడం ద్వారా తెలంగాణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను పరిరక్షించడంతో పాటు భవిష్యత్తులో మరింత ఉపాధి కల్పించడమే సింగరేణి యాజమాన్యం ప్రధాన లక్ష్యమని పేర్కొంది. వాస్తవాలను నిర్ధారించకోకుండా ఇటువంటి వార్తలను ప్రచురించడం వల్ల ఉద్యోగులు, వారి కుటుంబాలు, ప్రజల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని యాజమాన్యం తెలిపింది. సింగరేణి భూగర్భ గనుల ప్రైవేటీకరణపై ఎటువంటి ప్రతిపాదన లేదని మరోసారి స్పష్టం చేసింది.

# ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**జన్నారం, సెప్టెంబర్2(ప్రజాజ్యోతి)** జనసేత, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలను మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసే మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జన్నారం మండల అధ్యక్షుడు మూగల వెంకటేష్, కొమురవెల్లి సుందుల్ స్వరాజ్, బండారి సంజీవ్, శేఖర్, సిద్ధు, సుజిత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్కి వెంకటాపూర్ సహకార సంఘం చైర్మన్ ముత్యాల శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**దండేపల్లి, సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి):** నెల్కి వెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పిఏసిఎస్ ) చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ముత్యాల శ్రీనివాస్‌ను ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెబ్బనపల్లి సర్పంచ్ కందుల అశోక్, ఉప సర్పంచ్ ఊరటి వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ కొట్టె సత్తయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంద రాకేశ్, యువ నాయకుడు ఎంబాడీ సురేష్‌లు ఆయనను కలిసి శాలువా కప్పి, పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

**రైతుల సంక్షేమమే ధ్యేయం:**

సన్మాన అనంతరం చైర్మన్ ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘం ద్వారా రైతులకు అందించే రుణ సదుపాయాలు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చూస్తానని, సంఘం పురోగతికి, రైతుల సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ ద్వారకా పాఠశాలలో అబాకస్ తరగతులు ప్రారంభం

**మండల విద్యాధికారి మంత్రి రాజు**



**దండేపల్లి సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు బహుళ రకాల బోధనా పద్ధతులు ఎంతో దోహదపడతాయని మండల విద్యాధికారి మంత్రి రాజు పేర్కొన్నారు. బుధవారం ద్వారకా పాఠశాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై అబాకస్ తరగతులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మంత్రి రాజు మాట్లాడుతూ... అబాకస్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో గణితం పట్ల భయం పోయి ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. లెక్కలు చేయడంలో వేగం, ఖచ్చితత్వం పెరుగుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఆధునిక, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని, తద్వారా ప్రజలకు సర్కారు బడులపై నమ్మకం, ఆదరణ మరింత పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. పాఠశాల హెడ్ మాస్టర్ నీరటి సురేష్ మాట్లాడుతూ... అబాకస్ సాధన చేయడం వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత అపారంగా పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ (సిఆర్ )పి) సురేందర్, పాఠశాల ఉపాధ్యాయులు లావణ్య, సౌజన్య, శాంతలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.



**మందమర్రి,సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి ):** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మందమర్రిలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.జనసేన పార్టీ రాష్ట్ర విభజన విభాగం ఏడీఏ కమిటీ సభ్యుడు మాయ రమేష్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్‌కు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హనుమంతు, బాల విఘ్నేష్, రాము, ఇప్ప వెంకటేష్, మహేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లు బి-ఫాం బిచ్చగాళ్ల పరిస్థితి ?

**నియోజకవర్గంలో స్థానిక పంచాయతీ పాలనపై అవగాహన లోపం..**
**ప్రజా సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం**




**వాంకిడి సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** ఎన్నికలు వస్తే బి-ఫాం కోసం పోటీ.. గెలిచిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేకపోవడంపై నియోజకవర్గ ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది స్థానిక పంచాయతీ పరిపాలనపై కనీస అవగాహన లేకుండా పదవులు చేపడితే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు గ్రామాల్లో తాగునీరు రోడ్లు పారిశుద్ధ్య డ్రైనేజీ వీధి దీపాలు మౌలిక వసతులు వంటి సమస్యలు నిత్యం ప్రజలను వేధిస్తున్నా వాటి పరిష్కారానికి చొరవ చూపాల్సిన ప్రజాప్రతినిధులు మాత్రం మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి బి-ఫాం కోసం నేతల చుట్టూ ప్రదక్షిణలు చేయడం కాదు గెలిచిన తర్వాత ప్రజల మధ్య తిరిగి సమస్యలు పరిష్కరించడం అసలైన నాయకత్వం అని ప్రజలు అంటున్నారు పదవి అనేది అధికార ప్రదర్శనకు కాదని ప్రజలకు సేవ చేయడానికి అని గుర్తించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్న వారిపై ఉన్నతాధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారుబి-ఫాం తెచ్చుకోవడం గొప్ప కాదు బాధ్యతగా పాలన చేయడమే అసలైన నాయకత్వం ! ఇకనైనా నియోజకవర్గంలో స్థానిక పాలనపై అవగాహన పెంచి ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతారా? లేక ఇదే నిర్లక్ష్య ధోరణి కొనసాగుతుందా? అనేది వేచి చూడాలి

# వెయ్యి రోజుల్లో తెలంగాణకు కొత్త దిశ

**హామీలను అమలు చేసి.. సంక్షేమాన్ని ప్రజల గడపకు చేర్చాం**
**బీఆర్ఎస్ పాలనకు భిన్నంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం: ఆత్రం సుగుణక్క**



**కొమురంభీం, సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** గత ప్రభుత్వ హయాంలో హామీలకే పరిమితమైన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆచరణలోకి తీసుకువచ్చిందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి, ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ పనితీరును వివరించారు.ప్రజల ఆకాంక్షలను పాలనకు కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆమె పేర్కొన్నారు. రైతులు, మహిళలు, పేదలు, యువత, ఉద్యోగులు, బీసీలు, ఎస్సీలు సహా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం, ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు.

**రైతు రుణమాఫీతో అన్నదాతకు ఊరట**

రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేసి రైతు కుటుంబాలకు ఆర్థిక ఊరట కల్పించామని సుగుణక్క అన్నారు. రైతు భరోసా పెట్టుబడి సాయం, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, ఉచిత విద్యుత్, రైతుబీమా వంటి పథకాలతో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతు సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ కార్యక్రమాలే నిదర్శనమని పేర్కొన్నారు.

**మహిళల చేతుల్లో ఆర్థిక బలం**

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ స్వయం ఉపాధి అవకాశాలను పెంచుతున్నామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**పేదల ఇళ్లకు సంక్షేమ ఫలాలు**

కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, పింఛన్ల విస్తరణ, ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి కార్యక్రమాలతో పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని సుగుణక్క తెలిపారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.

**యువతకు ఉద్యోగాలు.. సామాజిక న్యాయానికి అడుగులు**

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించామని తెలిపారు. కులగణన ద్వారా రాష్ట్రంలోని సామాజిక వాస్తవాలను వెలుగులోకి తెచ్చామని, ఎస్సీ వర్గీకరణ అమలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక**


ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం, కొత్త మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాలిటీ సేవల విస్తరణతో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని సుగుణక్క అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, పారిశ్రామిక కారిడార్లు వంటి ప్రాజెక్టులతో తెలంగాణను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.టీజీ-ఐపాస్ ద్వారా పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించి కొత్త పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను ఆకర్షిస్తున్నామని తెలిపారు.

**తెలంగాణ రైజింగ్--2047 కాంగ్రెస్ లక్ష్యం**

2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సుగుణక్క అన్నారు. గత పాలనకు భిన్నంగా ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.వెయ్యి రోజుల పాలనతో తెలంగాణలో మార్పు మొదలైందని, రానున్న రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ఆత్రం సుగుణక్క స్పష్టం చేశారు.

# నేటికి వాయిదా పడిన కోల్ ఇండియా అపెక్స్ జేసీసీ సమావేశం

**కార్మిక చట్టాల అమలుపై కీలక చర్చ..**
**జేబీసీసీఐ--12 ఏర్పాటుపై చర్చకు అవకాశం**



**మంచిర్యాల, 2, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కోల్‌కతాలోని కోల్ ఇండియా లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో ట్రేడ్ యూనియన్లతో సెప్టెంబర్ 2న జరగాల్సిన కీలక అపెక్స్ జేసీసీ సమావేశం నేటికి వాయిదా పడింది. కోల్ ఇండియా ఛైర్మన్ బి. సాయిరామ్ ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)కు సంబంధించిన సమావేశంలో పాల్గొనాల్సి రావడంతో అపెక్స్ జేసీసీ సమావేశాన్ని ఒక రోజు వాయిదా వేసినట్లు సమాచారం.సెప్టెంబర్ 3న జరగనున్న సమావేశానికి హాజరయ్యేందుకు పలువురు కార్మిక సంఘాల నాయకులు ఇప్పటికే కోల్‌కతాకు చేరుకున్నారు. కార్మిక చట్టాల అమలు పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య కీలక చర్చ జరగనుంది.అదేవిధంగా 12వ జేబీసీసీఐ ఏర్పాటు అంశాన్ని కూడా కార్మిక సంఘాల ప్రతినిధులు సమావేశంలో ప్రస్తావించే అవకాశం ఉంది. అయితే అధికారికంగా ప్రకటించిన ప్రధాన ఎజెండాలో ఈ అంశం స్పష్టంగా పేర్కొనలేదు. జేబీసీసీఐ--12పై చర్చ జరిగితే తదుపరి వేతన ఒప్పంద ప్రక్రియపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.కార్మిక చట్టాల అమలు, కార్మికులపై వాటి ప్రభావం, ట్రేడ్ యూనియన్ల అభ్యంతరాలు తదితర అంశాలపై సెప్టెంబర్ 3న జరిగే అపెక్స్ జేసీసీ సమావేశంలో చర్చ జరగనున్న నేపథ్యంలో బొగ్గు కార్మికులు, కార్మిక సంఘాలు ఈ సమావేశాన్ని ఆసక్తిగా గమనిస్తున్నాయి.

# కెరమేరి ఎస్ఐగా కె. రాజు బాధ్యతలు

## అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం..

## ప్రజలకు అందుబాటులో ఉంటా




**కెరమేరి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):** కెరమేరి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా కె. రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సీసీఎస్ ఆసిఫాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై కెరమేరి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసింగ్‌ను పటిష్టం చేస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై నిర్భయంగా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని, ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. యువత చెడు వ్యసనాల కు దూరంగా ఉండాలని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ రాజు కోరారు.

# ఓ గ్రామపంచాయతీలో మహిళా వార్డు సభ్యురాలి తీరు.. కలెక్టర్ కంటే ఎక్కువ ఫీల్!




## వార్డుకు ప్రాతినిధ్యం వహించాల్సింది పోయి..

## ప్రతి విషయంలో తనదే పెత్తనం అన్న చర్చ

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ఓ గ్రామపంచాయతీలో ఇటీవల ఎన్నికైన ఓ మహిళా వార్డు సభ్యురాలి వ్యవహారశైలి ప్రస్తుతం గ్రామంలో చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తోంది. ప్రజలు ఓటు వేసి గెలిపించి వార్డుకు ప్రాతినిధ్యం కల్పిస్తే.. ఆ పదవిని మరింత పెద్ద అధికారంగా భావిస్తున్నారనే గుసగుసలు స్థానికంగా వినిపిస్తున్నాయి. వార్డులోని ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉండగా.. గ్రామంలోని అనేక విషయాల్లో తనదే తుది మాట అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**గెలిచింది వార్డే.. ఫీల్ మాత్రం అంతకు మించి!**

ఎన్నికల్లో గెలుపు సాధించిన తర్వాత కొందరు ప్రజాప్రతినిధుల్లో సహజంగానే ఉత్సాహం పెరుగుతుంది. అయితే ఆ ఉత్సాహం బాధ్యతగా మారాలి తప్ప.. ఆధిపత్య ధోరణిగా మారకూడదని పలువురు గ్రామస్తులు అంటున్నారు. సదరు మహిళా వార్డు సభ్యురాలి విషయంలో మాత్రం ప్రస్తుతం ఇలాంటి చర్చే జరుగుతోంది. గ్రామంలో ఏ చిన్న విషయం జరిగినా తన ప్రమేయం ఉండాలన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

**పంచాయతీ వ్యవహారాల్లోనూ జోక్యం?**

గ్రామపంచాయతీకి సంబంధించి కొన్ని అంశాల్లోనూ తన మాటకు ప్రాధాన్యత ఉండాలని భావిస్తున్నారనే చర్చ స్థానికంగా సాగుతోంది. పంచాయతీకి ఎన్నికైన ప్రతి ప్రజాప్రతినిధికి తనకంటూ బాధ్యతలు, పరిధులు ఉంటాయని.. వాటిని గౌరవిస్తూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. అయితే సదరు వార్డు సభ్యురాలు మాత్రం తనకున్న పదవిని మించి ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**చాయ్ హోటల్ చర్చల నుంచి గ్రామ సమస్యల వరకు..**

గ్రామంలో ఎక్కడ చూసినా ఆమె వ్యవహారశైలిపైనే చర్చ సాగుతోందని స్థానికులు చెబుతున్నారు. చాయ్ హోటళ్ల వద్ద జరిగే సాధారణ చర్చల్లోనూ ఆమె ప్రస్తావన వస్తోందని, "వార్డు సభ్యురాలిగా గెలిచిందా.. లేక గ్రామం మొత్తానికి అధికారిణిగా భావిస్తున్నారా?" అంటూ కొందరు సరదాగా వ్యాఖ్యానిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇవన్నీ స్థానికంగా వినిపిస్తున్న అభిప్రాయాలేనని, వాస్తవ పరిస్థితులపై సంబంధిత వ్యక్తుల వివరణ కూడా అవసరమని పలువురు అంటున్నారు.

**పదవి అంటే బాధ్యత.. పెత్తనం కాదు**

ప్రజలు ఇచ్చిన పదవి ద్వారా ప్రజలకు సేవ చేయడమే ప్రజాప్రతినిధి ప్రధాన లక్ష్యంగా ఉండాలని గ్రామస్తులు సూచిస్తున్నారు. వార్డు సభ్యురాలు తన పరిధిలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సర్పంచ్, ఉపసర్పంచ్, ఇతర వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. గ్రామాభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంటున్నారు.

**ప్రజల తీర్పే అసలు కొలమానం**

ఎన్నికల్లో గెలవడం ఒకసారి జరిగే విషయం అయితే.. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నిరంతరం కొనసాగాల్సిన ప్రక్రియ. అధికార ప్రదర్శన కంటే ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తేనే వార్డు సభ్యురాలిగా మంచి పేరు వస్తుందని గ్రామంలో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తనపై వస్తున్న విమర్శలు, చర్చలను సదరు మహిళా వార్డు సభ్యురాలు ఏ విధంగా తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. గెలిచింది పదవికోసం కాదు.. ప్రజల కోసం పనిచేయడానికి" అనే విషయాన్ని గుర్తుంచుకుని ముందుకు సాగితే విమర్శలకు బదులుగా ప్రశంసలు దక్కుతాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# బి-ఫాం కోసం ఆరాటం.. ప్రజా పాలనకు దూరం !

**జంబుల్దరిలో పంచాయతీ పాలనపై ప్రశ్నలు..**

**పరిష్కారానికి నోచుకోని స్థానిక సమస్యలు**



**వాంకిడి సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి** ఎన్నికల సమయంలో బి-ఫాం కోసం నేతల చుట్టూ ప్రదక్షిణలు.. గెలిచిన తర్వాత మాత్రం ప్రజల సమస్యలపై నిర్లక్ష్య ధోరణి ఇదేనా స్థానిక ప్రజాప్రతినిధుల పనితీరు అంటూ వాంకిడి మండలంలోని జంబుల్దరి గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు పంచాయతీ పదవి అంటే కేవలం కుర్చీ హోదా మాత్రమే కాదని గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం పారదర్శక పాలన ప్రధాన బాధ్యతలని స్థానికులు పేర్కొంటున్నారు అయితే గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో పంచాయతీ పరిపాలన తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అవగాహన లోపమా.. చిత్తశుద్ధి లేదా ?**

స్థానిక పంచాయతీ పరిపాలనపై సరైన అవగాహన లేకపోవడం వల్లే సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉంటున్నాయా. ? లేక సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి లోపించిందా..? అనే ప్రశ్నలు గ్రామంలో వినిపిస్తున్నాయి ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తున్నా వాటికి శాశ్వత పరిష్కారం లభించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి

**బి-ఫాం కాదు.. పనితీరు కావాలి !**

రాజకీయ పార్టీల బి-ఫాం పొందడం ఒక ఎన్నికల ప్రక్రియ మాత్రమేనని ప్రజల ఓట్లతో గెలిచిన తర్వాత ప్రజలకు జవాబుదారీగా పనిచేయడమే అసలైన నాయకత్వమని గ్రామస్థులు అంటున్నారు బి-ఫాం కోసం ఎంత ఆరాటపడినా ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే ఆ పదవికి విలువ ఏమిటి ? అని ప్రశ్నిస్తున్నారు

**ఉన్నతాధికారులు స్పందించాలి**

జంబుల్దరిలో నెలకొన్న స్థానిక సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచాయతీ పాలనపై సమీక్ష నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు నిజమైతే బాధ్యత వహించాల్సిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

**ప్రజలు కోరేది బి-ఫాం రాజకీయాలు కాదు**

ప్రజలకు అందుబాటులో ఉండే పాలన హోదా కాదు.. అభివృద్ధి కనిపించే పనితీరు ! స్థానిక సమస్యలపై సత్వరమే పరిష్కారం కావాలని కోరుతున్న స్థానికులు

# లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

**రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు భరోసా**



**సావర్ఖేడా, సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి కెరమేరి** సావర్ఖేడా గ్రామపంచాయతీలో బుధవారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కావుడే తులసీరామ్, వార్డు మెంబర్ ఏ. శంకర్, జీపీఓ శంకర్ పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.